RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 290, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 24 - జనవరి - 2026 , వెల రూ.5/-

# ఏఐ ఆవిష్కరణలు.. అమలుకు ఐకమ్

భారత్‌లోనే తొలి ఎకోసిస్టమ్ ఆధారిత ఓపెన్ ఇన్నోవేషన్ సంస్థ 'ఐకమ్'

- ఇన్నోవేషన్ సంస్థను దావోస్‌లో ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- కృత్రిమ మేధను ప్రయోగాల దశ నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని వెల్లడి
- భారీ స్థాయిలో ఏఐ నైపుణ్యాభివృద్ధి
- ఏఐ-ఫస్ట్ స్టార్టప్‌ల వేగవంతమైన అభివృద్ధి
- పరిశోధన-పరిశ్రమల మధ్య బలమైన అనుసంధానం



- భారీ డేటాసెట్‌లు, అత్యాధునిక కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన

హైదరాబాద్: "ఇప్పటి వరకు ఏఐ అంటే ప్రయోగాలు, పైలట్ ప్రాజెక్టులు, స్టార్టప్ డెమోలకు పరిమితమైంది. ప్రస్తుతం ప్రపంచం ఒక కీలక మలుపులో నిలిచింది. ఈ పరిస్థితుల్లో ఏఐని బాధ్యతాయుతంగా, విశ్వసనీయంగా ప్రజల జీవితాల్లోకి తీసుకెళ్లి... ఎలా అమలు చేయాలన్నది అసలైన సవాల్. దీనికి పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొస్తున్న భారత్‌లోనే తొలి ఎకోసిస్టమ్ ఆధారిత ఓపెన్ ఇన్నోవేషన్ సంస్థ 'ఐకమ్'. ఇది భారీ డేటా వినియోగం, ఏఐ నైపుణ్యాల విస్తృత అభివృద్ధి, గ్లోబల్ స్థాయి స్టార్టప్‌లకు ప్రోత్సాహం, అత్యాధునిక కంప్యూటింగ్ మౌలిక వసతులతో... మిగతా.. 2లో




## భారత్‌లోనూ.. దంపతులకు ఉమ్మడి ఐటీఆర్‌కు చాన్స్..?

ఢిల్లీ: భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తుంటే.. వేర్వేరుగా ఆదాయపన్ను రిటర్న్(ఐటీఆర్) దాఖలు చేయడం సహజమే..! అయితే.. పన్ను వెసులుబాటు విషయంలో ఇరువురూ తంటాలు పడాల్సిన పరిస్థితులు ఎదురవుతుంటాయి. హౌసింగ్ లోన్, పిల్లల ట్యూషన్ ఫీజులు, ఇంటి అద్దె, ఎడ్యుకేషన్ లోన్, విద్యుత్తు వాహనాల కొనుగోలు, మిగతా.. 2లో

# అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారు

- తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలి
- ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలి
- రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారు



గుంటూరు(ఏఎన్‌యూ): రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని మిగతా.. 2లో

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం: ఇరాన్

తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్




తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది

తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం

## కేరళలో మార్పు అనివార్యం.. అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది



గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ

కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని

కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

ఢిల్లీ: గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. మిగతా.. 2లో

## పోలవరం పనులు భేష్




డయాఫ్రం వాల్ వేగంగా నిర్మించారు

విదేశీ నిపుణుల బృందం కితాబు

## కాంగ్రెస్‌లో దండుపాళ్యం ముఠా.. మేం ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు

- ఫోన్ ట్యాపింగ్ కేసు అంతులేని కథలా సాగుతోంది
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామాలు ఆడుతోంది
- ఉద్యమంలోంచి పుట్టిన పార్టీ బీఆర్ఎస్
- ఎన్నికేసులు పెట్టినా భయపడకుండా పోరాడిన నాయకత్వం మా పార్టీది



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు అంతులేని కథలా సాగుతోందని.. నోటీసులు, విచారణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామాలు ఆడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఈ కేసులో సిట్ విచారణ బయల్దేరే ముందు తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, కీలక నేతలతో భేటీ అయ్యారాయన. మిగతా.. 2లో

## కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా.. తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్

- కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని
- తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు
- నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, చార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు
- సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు
- ఈ కొత్త రైళ్ల నిర్వహణ బాధ్యతలను చూడనున్న దక్షిణ రైల్వే



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. కొత్తగా ప్రారంభించిన మిగతా.. 2లో



## 'రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, వాడవాడలా బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి

- చంద్రబాబు సర్కారుపై వైఎస్ జగన్ మండిపాటు
- సంక్రాంతి రోజు టీడీపీ కూటమి ఎమ్మెల్యేలు దగ్గరుండి నడిపించారు
- జూదాల్లో రూ.2 వేల కోట్లు చేతులు మారాయి

అమరావతి: 'జూదం అనేది చట్టబద్ధమా..?' అని చంద్రబాబు సర్కారును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా టీడీపీ కూటమి ఎమ్మెల్యేలు దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ దగ్గరుండి జూదాలు (గ్యాంబ్లింగ్) నడిపించారని.. ఈ వ్యవహారంలో మిగతా.. 2లో

# వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది

### దావోస్ నుంచి రాగానే పని మొదలుపెట్టిన చంద్రబాబు

- రాష్ట్రానికి చేరుకున్న చంద్రబాబు
- వెంటనే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో పాల్గొన్న వైనం
- రాష్ట్ర ఆర్థిక పురోగతి, రుణాల అమలు, బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై చర్చ



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్నారు. ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్న ఆయన విశ్రాంతి కూడా తీసుకోకుండానే పని మొదలుపెట్టారు. సచివాలయానికి వెళ్లి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ మిగతా.. 2లో




## సిట్ విచారణ సీరియల్‌లా ఉంది

- అసలు ఫోన్ ట్యాపింగ్ చేశారని హరీష్, కేటీఆర్‌ను విచారణకు పిలిచారా.. లేక వారి ఫోన్లు ట్యాప్ అయ్యాయని పిలిచారా?
- 'కేసీఆర్ కొడుకు యువరాజులా ఆడిందే ఆటగా నడుస్తుంటే, మేం మొత్తుకుంటే నాడు అధికారులు పట్టించుకోలేదు

కరీంనగర్: ఫోన్ల ట్యాపింగ్ అంశానికి సంబంధించి సిట్ విచారణ అనేది సీరియల్‌లా సాగుతోందని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా సాగిందని మిగతా.. 2లో

## కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా..
# తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. కొత్తగా ప్రారంభించిన వాటిలో తిరువనంతపురం-చర్లపల్లి, నాగర్‌కోయిల్-మంగళూరు, తిరువనంతపురం-తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. వీటితో పాటు త్రిస్సూర్-గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలును కూడా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఈ రైళ్లు తమ గమ్యస్థానాలకు బయలుదేరాయి. ఈ నాలుగు సర్వీసులను దక్షిణ రైల్వే నిర్వహించనుంది. తిరువనంతపురం-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణిస్తుంది. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చనుంది. అలాగే, తిరువనంతపురం-తాంబరం రైలు తమిళనాడులోని పారిశ్రామిక, విద్యా కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది. అమృత్ భారత్ రైళ్లను సామాన్యులకు తక్కువ ధరలో మెరుగైన సౌకర్యాలు అందించేలా రూపొందించారు. ఇవి నాన్-ఏసీ రైళ్లు అయినప్పటికీ, వీటిలో ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కోచ్‌లో సీసీటీవీ కెమెరాలు, ప్రతి సీటుకు ఫోన్ చార్జర్ సాకెట్, బాటిల్ హోల్డర్ వంటి వసతులు కల్పించారు. కోచ్‌లు విశాలంగా, సౌకర్యవంతంగా ఉన్నాయని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ రైళ్లకు, ప్రీమియం రైళ్లకు మధ్య అంతరాన్ని తగ్గించి, తక్కువ ఛార్జీలతో మెరుగైన ప్రయాణ అనుభూతిని అందించడమే ఈ రైళ్ల లక్ష్యమని రైల్వే అధికారులు తెలిపారు.

## ఏడేళ్ల రికార్డు వేడికి బ్రేక్.. ఢిల్లీని తాకిన వర్షాలు,
# భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాలైన (ఎన్సీఆర్) నోయిడా, ఘజియాబాద్‌లలో శుక్రవారం ఉదయం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. ఉత్తర భారతదేశంపై క్రియాశీలకంగా ఉన్న పశ్చిమ కల్లోలం ప్రభావంతో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఈ నేపథ్యంలో ఢిల్లీకి ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గత ఏడేళ్లలో ఎన్నడూ లేనంతగా గురువారం ఢిల్లీలో 27.1 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అయితే, తాజా వర్షాలతో వాతావరణం చల్లబడింది. శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 18-20 డిగ్రీలకు పడిపోతుందని, శనివారం నాటికి ఇది 16-18 డిగ్రీలకు మరింత తగ్గే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. రోజంతా ఒకటి, రెండు సార్లు వర్షాలు కురవచ్చని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ వర్షాల కారణంగా 'చాలా పేలవం' (వెరీ పూర్) కేటగిరీలో ఉన్న ఢిల్లీ గాలి నాణ్యత సూచీ మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. వర్షానికి ముందు నోయిడాలో ా×  329, ఘజియాబాద్‌లో 347గా నమోదైంది. ఈ వాతావరణ ప్రభావం శనివారం ఉదయం వరకు కొనసాగవచ్చని, మళ్లీ జనవరి 26 నుంచి మరో పశ్చిమ కల్లోలం ఉత్తర భారతదేశంపై ప్రభావం చూపే అవకాశం ఉందని పీటీఐ తన కథనంలో పేర్కొంది.

## దావోస్‌లో కెనడా ప్రధాని కీలక వ్యాఖ్యలు..
# ఆ ఆహ్వానాన్ని వెనక్కి తీసుకున్న ట్రంప్

ఢిల్లీ: గాజా శాంతి మండలిలో చేరాలంటూ కెనడాకు పంపిన ఆహ్వానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తీసుకున్నారు. ఈ మేరకు ఆయన తన నిర్ణయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. ఇప్పటివరకు ఏర్పడిన ప్రతిష్ఠాత్మక బోర్డులలో గాజా శాంతి మండలి కూడా ఒకటని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ దావోస్ వేదికగా అమెరికా 'గ్రీన్‌లాండ్' సుంకాలను వ్యతిరేకించడంతో ట్రంప్ ఈ ఆహ్వానాన్ని ఉపసంహరించుకున్నారు. దావోస్‌లో జరిగిన సమావేశంలో మార్క్ కార్నీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆధిపత్యంలో ప్రపంచం పరివర్తన దిశగా కాకుండా విచ్ఛిన్నం వైపు పయనిస్తోందని ఆయన అన్నారు. ఒకప్పుడు భాగస్వామ్య దేశాల శ్రేయస్సు కోసం చేసుకున్న ఆర్థిక ఒప్పందాలను ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్న దేశం ఆయుధంగా ఉపయోగించుకుంటోందని విమర్శించారు. బలవంతులు తమ సొంత ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఇష్టానుసారంగా వాణిజ్య నియమాలను అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇంతకాలం భౌగోళిక పరిస్థితులు, ప్రపంచ దేశాలతో మైత్రి మాత్రమే దేశ శ్రేయస్సు, భద్రతకు హామీ ఇస్తాయని నమ్మేవారమని, ఆ నమ్మకాలు ఇక ఎప్పటికీ తిరిగి రావని ఆయన అన్నారు.

## శ్రీవారికి భారీ విరాళాలు..
# ఒకే రోజు కోట్లలో కానుకలు

తిరుపతి: తిరుమల శ్రీవారికి మరోసారి భారీ విరాళాలు అందాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ, అలాగే ఓ విద్యాసంస్థల అధినేత వేర్వేరుగా స్వామివారికి కోట్లాది రూపాయలను కానుకగా సమర్పించారు. ఈ విరాళాలను టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ సేవా ట్రస్టులకు కేటాయించారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ సంస్థ, టీటీడీ ట్రస్టులకు మొత్తం రూ. 2.50 కోట్లు విరాళంగా ఇచ్చింది. సంస్థ ప్రతినిధి రాజగోపాలరాజు, శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ విరాళంలో శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు, విద్యాదాన ట్రస్టుకు చెరో రూ.75 లక్షలు ఉన్నాయి. అలాగే బర్డ్ ట్రస్టుకు రూ.50 లక్షలు, అన్నప్రసాదం, గో సంరక్షణ ట్రస్టులకు చెరో రూ.25 లక్షలు చొప్పున అందించినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ విరాళం అందించిన కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ భారీ విరాళం ప్రకటించారు. ఒకరోజు అన్నప్రసాద వితరణ కోసం ఆయన రూ. 44 లక్షలు అందించారు. నేడు మంత్రి లోకేశ్ పేరిట టీటీడీ అన్నప్రసాద కేంద్రంలో ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు.

## 'రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, వాడవాడలా
# బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి

మొదటి పేజి తరువాయి



ఈ వ్యవహారంలో రూ.2 వేల కోట్లు చేతులు మారాయని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇందులో చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలు, పోలీసులు కూడా వాటాలు పంచుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే దగ్గరుండి ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలను ప్రోత్సహించడం ఏమిటని నిలదీశారు. ఇది ప్రజలను తప్పుడు మార్గంలో దోచుకోవడం కిందకు రాదా..? ఇది అవినీతి కాదా..? ఇది లూటీ కాదా..? అంటూ సీఎం చంద్రబాబును నిలదీశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్... విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సూటిగా, స్పష్టంగా సమాధానాలు చెప్పారు. కళ్ల ముందు టీడీపీ కూటమి నేతలు చేస్తున్న అవినీతి స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ తాము నిజాయితీపరులమనే భ్రమను కల్పించే యత్నాలు చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, వాడవాడనా బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. పర్మిట్ రూమ్‌లు వెలిశాయి. వాటిలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం అమ్ముతూ దోచుకుంటున్నారు. ఇది అవినీతి కాదా? ఇసుక అమ్మకాలతో వైఎస్సార్‌సీపీ హయాంలో ఏటా ప్రభుత్వ ఖజానాకు రూ.750 కోట్లు ఆదాయం వచ్చేది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక అని మభ్యపెడుతూ ఎడాపెడా దోచేస్తున్నారు. నాటికీ, నేటికీ ఇసుక ధర చూస్తే రెట్టింపు అయ్యింది. ప్రభుత్వ ఖజానాకు పైసా ఆదాయం రావడం లేదు. దోచేస్తున్న డబ్బు అంతా చంద్రబాబు, టీడీపీ నేతల జేబుల్లోకి వెళ్తోంది. ఇది అవినీతి కాదా? ఇసుకే కాదు.. సిలికా, క్వార్ట్జ్ లేటరైట్ లాంటి సహజ వనరులను ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా తవ్వేస్తూ టీడీపీ మాఫియా దోచుకుంటోంది. ఇది అవినీతి కాదా..? మా హయాంలో విద్యుత్ యూనిట్ అత్యంత చౌకగా రూ.2.49 చొప్పున కొనుగోలు చేస్తే చంద్రబాబు రాద్ధాంతం చేశారు. మరి ఇప్పుడు యూనిట్ రూ.4.60 వంతున కరెంట్ కొనుగోలు చేస్తున్నారు. రూ.2.49 ఎక్కడ..? రూ.4.60 ఎక్కడ..? ఇది అవినీతి కాదా..? అమరావతిలో నిర్మాణాల పేరుతో జరుగుతున్నది ఏమిటి..? నిర్మాణాలకు ఎంత ఖర్చు చేస్తున్నారు? చదరపు అడుగుకు రూ.10 వేలు.. రూ.12 వేలు.. రూ.13 వేలు ఖర్చు చేస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఫైవ్ స్టార్ సదుపాయాలతో చదరపు అడుగు రూ.4 వేలకే నిర్మించి ఇస్తున్నారు. ఇప్పుడు చెప్పండి.. రాజధాని నిర్మాణంలో జరుగుతోంది అవినీతి కాదా..? ఈ అవినీతిపై జర్నలిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ప్రభుత్వాన్ని నిలదీయాలి' అని వైఎస్ జగన్ కోరారు.

అసెంబ్లీ సమావేశాలకు వైఎస్సార్‌సీపీ సభ్యులు హాజరవడంపై అనేక సందర్భాల్లో గతంలోనే స్పష్టమైన సమాధానాలు చెప్పానని మరో ప్రశ్నకు జవాబుగా వైఎస్ జగన్ పేర్కొన్నారు. 'అసెంబ్లీలో ఉన్నది రెండే పక్షాలు.. ఒకటి అధికారపక్షం.. రెండోది ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ. మరి.. వైఎస్సార్‌సీపీని ప్రతిపక్షంగా గుర్తిరకుండా స్పీకర్‌ను అడ్డుకుంటున్నదెవరు? ప్రతిపక్ష నేత హోదా ఇస్తే, సభా నాయకుడికి మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో అంత సమయం నాకూ ఇవ్వాల్సి వస్తుంది.. చంద్రబాబు ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, వైఫల్యాలపై నిలదీస్తాననే భయంతోనే ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు జంకుతున్నారు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకుండా 175 మంది ఎమ్మెల్యేల తరహాలోనే కేవలం 5 నిమిషాలే సమయం ఇస్తామంటే ప్రజల గొంతును వినిపించే అవకాశం ఉండదు. ప్రజల గొంతుకను బలంగా వినిపించాలనే లక్ష్యంతోనే ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేయాల్సి వస్తోంది..' అని వైఎస్ జగన్ పునరుద్ఘాటించారు.

# కేరళలో మార్పు అనివార్యం..
## అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యనించారు.

## వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి
# ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది

మొదటి పేజి తరువాయి

సచివాలయానికి వెళ్లి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం అధ్యక్షతన జరిగిన 233, 234వ ఎస్‌ఎల్‌బీసీ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పురోగతి, రుణాల అమలు, బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వార్షిక రుణ ప్రణాళిక అమలు పరిస్థితి, వ్యవసాయ రుణాలు, ఎంఎస్‌ఎంఈలకు అందుతున్న ఫైనాన్షియల్ సపోర్ట్‌పై సీఎం సమీక్షించారు. ఇప్పటివరకు బ్యాంకులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు వివరించారు. అలాగే కౌలు రైతులకు రూ.1,490 కోట్ల మేర రుణాలు, ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ.95,714 కోట్ల రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతిని ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టిసారించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటుపై బ్యాంకర్లతో సీఎం కీలక చర్చలు జరిపారు. పెట్టుబడులు, బ్యాంకింగ్ సేవలు, కార్పొరేట్ కార్యకలాపాలకు అమరావతిని కేంద్రంగా మార్చే దిశగా బ్యాంకులు సహకరించాలని సూచించారు. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల బ్యాంక్ లింకేజీ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, స్టార్టప్‌లకు బ్యాంకుల మద్దతు వంటి అంశాలపై కూడా సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎంతో పాటు వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సిట్ విచారణ సీరియల్‌లా ఉంది

మొదటి పేజి తరువాయి

ఫోన్ ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా సాగిందని తాను ముందే చెప్పానని, ఆనాడు అధికారులు పట్టించుకోలేదన్నారు. అసలు ఫోన్ ట్యాపింగ్ చేశారని హరీష్, కేటీఆర్‌ను విచారణకు పిలిచారా.. లేక వారి ఫోన్లు ట్యాప్ అయ్యాయని పిలిచారా?అంటూ సెటైర్లు వేశారు బండి సంజయ్. 'కేసీఆర్ కొడుకు యువరాజులా ఆడిందే ఆటగా నడుస్తుంటే, మేం మొత్తుకుంటే నాడు అధికారులు పట్టించుకోలేదు. సినిమా యాక్టర్స్, పారిశ్రామికవేత్తల ఫోన్స్ ట్యాప్ చేశారు. సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే చెప్పిండు కేసీఆర్ కుటుంబం ట్యాపింగ్‌కు పాల్పడింది. ఒక్కరిని కూడా ఇప్పటివరకూ సిట్ అరెస్ట్ చేయలేకపోయింది. ప్రభాకర్ రావు వ్యవహారం ఎలా సాగుతుందో చూస్తున్నాం. సిట్ సాధించిందేమిటో చెప్పాలి. రాష్ట్ర ముఖ్యమంత్రే అంటాడు తన ఫోన్ ట్యాప్ చేశారని. కానీ చర్యలు ఉండవు.కవిత ట్యాప్ అయినట్టు చెప్పింది, హరీష్ రావు ఫోన్ కూడా ట్యాప్ అయింది. భిక్షాటన చేసేవాళ్లు కూడా కేసిఆర్ హయాంలో ఫోన్ మాట్లాడేందుకు భయపడ్డారు. ఈ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము లేదు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

## రేవంత్ రెడ్డి డైవర్షన్
# పాలిటిక్స్ చేస్తున్నారు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ పని చేస్తున్నారని ఆరోపించారు. సిట్ విచారణకు హాజరయ్యే ముందు ఇవాళ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమంలో ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గలేదని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు కూడా విచారణల పేరుతో భయపెట్టే ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో రేవంత్ ప్రభుత్వం రాజకీయ డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు తాము రాష్ట్రాభివృద్ధి కోసమే పనిచేశామని, ఎప్పుడూ అక్రమాలకు పాల్పడలేదన్నారు. ప్రతిపక్షాలను వేధించే సంస్కృతి తమది కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం కావాలనే తనపై వ్యక్తిత్వ హననానికి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. డ్రగ్స్ ఆరోపణలు, హీరోయిన్స్‌తో లింకులు పెట్టడం వంటి నిరాధార ప్రచారాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో కుంభకోణాన్ని హరీశ్ రావు బయటపెట్టగానే ఆయనకు నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. విచారణ సమయంలో హరీశ్ సంధించిన ప్రశ్నలకు సిట్ ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ 'మనసుమమత' సీరియల్‌లా సాగుతోందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. విచారణకు పదిసార్లు పిలిచినా హాజరవుతానని, ప్రతి ప్రశ్నకూ సమాధానం చెబుతానని అన్నారు. చట్టంపై పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు. ఒకప్పుడు 'నోటుకు ఓటు' కేసులో అడ్డంగా దొరికిన వ్యక్తి ఈరోజు సీఎం కావడమే రాష్ట్ర దౌర్భాగ్యమని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఇప్పటికీ అమలుకావడం లేదని ధ్వజమెత్తారు. సింగరేణి బొగ్గు టెండర్లలో జరుగుతున్న అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

## భారత్‌లోనూ.. దంపతులకు
# ఉమ్మడి ఐటీఆర్‌కు చాన్స్..?

మొదటి పేజి తరువాయి

విద్యుత్తు వాహనాల కొనుగోలు, మెడికల్ ఇన్సూరెన్స్.. ఇలా క్లెయిమ్ చేసుకునే సమయంలో ఇబ్బందులు తప్పవు. ఇకపై ఆ సమస్య లేకుండా దంపతులకు ఉమ్మడి ఐటీఆర్ వెసులుబాటును కల్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి చర్యలు తీసుకుంటున్నారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి.

### ఐసీఐఏ ప్రతిపాదనలతో..

నిజానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఐఏ) కేంద్ర ప్రభుత్వానికి ఉమ్మడి ఐటీఆర్ ప్రతిపాదనలు చేసింది. ఈ విధానం వల్ల దంపతులు ఒకే ఐటీఆర్ చెల్లించే వెసులుబాట్లు ఉంటాయి. ఇప్పటికే అమెరికా, జర్మన వంటి దేశాల్లో ఈ విధానం కొనసాగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వానికి పంపిన నివేదికలో ఐసీఐఏ వెల్లడించింది. ఫిబ్రవరి 1న ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశంపై ఓ ప్రకటన చేసే అవకాశాలున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### వేతన జీవులకు ఊరటనిచ్చేందుకు..

వేతన జీవులకు ఊరటనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్‌లో కొత్తపన్ను విధానంలో ఉన్నవారికి రూ.12 లక్షల వార్షికాదాయం వరకు పన్ను మినహాయింపునిచ్చిన విషయం తెలిసిందే..! పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఇప్పుడు కూడా వరాల జల్లులు కురిపించే అవకాశాలున్నట్లు సమాచారం. ఇక వేతన సవరణ సంఘం సిఫార్సులను సైతం అమలు చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

### ఉమ్మడి పన్నుల వల్ల ప్రయోజనాలెన్నో..!

ఉమ్మడి పన్ను విధానం వల్ల ఎన్నెన్నో ప్రయోజనాలుంటాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి పన్ను విధానానికి ఆదాయపన్ను చట్టం అంగీకరించదు. ఇందుకోసం పార్లమెంట్ చట్టంలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి పన్ను వల్ల దంపతులిద్దరూ తమ క్లెయిమ్‌లను కలిపి చేసుకోవచ్చు. దంపతుల్లో ఒకరికి చాలా ఎక్కువ వేతనం, మరొకరికి తక్కువ ఉండడం సహజమే..! ఇలాంటి సందర్భాల్లో ఉమ్మడి ఐటీఆర్ వల్ల, పన్ను భారం భారీగా తగ్గే అవకాశాలుంటాయి. ఈ విధానం అందుబాటులోకి వస్తే.. పన్ను ఎగవేతలకు కూడా చెక్ పెట్టవచ్చని ఐసీఐఏ భావిస్తోంది.

# ఏఐ ఆవిష్కరణలు.. అమలుకు ఐకమ్

మొదటి పేజి తరువాయి

బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణలకు తెలంగాణను ప్రపంచ వేదికగా నిలబెడుతుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఐకమ్'ను సీఎం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, ఐకమ్ వ్యవస్థాపక సీఈవో ఫణి నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో ప్రయోగాలతోపాటు ఆయా ఆవిష్కరణల అమలుకూ అధిక ప్రాధాన్యమిస్తున్నాం. ప్రపంచం ఏఐ పైలట్ దశ నుంచి విస్తృత అమలు దశలోకి మారుతున్న తరుణంలో బాధ్యతాయుతంగా, పారదర్శకంగా ఏఐని ఉపయోగించుకునే వేదికగా తెలంగాణను మేం ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఏఐ అమలుకు ఒక ప్రయోగ వేదికగా తెలంగాణను నిలిపే లక్ష్యంతో రూపొందించిన తొలితరం సంస్థగా 'ఐకమ్' నిలుస్తుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్య సాధనకు వ్యూహాత్మక దిశ అవసరం. ఐకమ్ ద్వారా అది సాధ్యమవుతుంది. ఇది భవిష్యత్ ఉద్యోగాలను సృష్టిస్తుంది. భారత్‌ను టెక్నాలజీ వినియోగదారుడిగానే కాకుండా సృష్టికర్తగానూ మారుస్తుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తంచేశారు. "ప్రపంచవ్యాప్తంగా అనేక ఏఐ పాలసీలున్నాయి. అనేక దేశాలు ఇప్పటికే ఏఐ మిషన్‌లను ప్రకటించాయి. అందులో చాలావాటికి సాధారణ లోపం ఒకటుంది. అదే... అమలుకు అవసరమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం. 'ఐకమ్' ఆ లోపాన్ని భర్తీ చేస్తుంది. ఇది ప్రాజెక్టు కాదు. ఒక శాశ్వత వ్యవస్థ. ఒక డిపార్ట్‌మెంట్ కాదు.. ఏకీకృత ఎకోసిస్టమ్. ఇది ప్రయోగశాల కాదు.. విస్తృత జనాభా ప్రాతిపదికన సేవలందించే వేదిక. ఏఐపై ప్రయోగాల దశను దాటి.. జనాభా స్థాయికి తగ్గట్టుగా ఈ సాంకేతికతను అమలు చేసే సామర్థ్యాన్ని కలిగిన భారత సంస్థగా ఇది గుర్తింపు పొందుతుంది" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తంచేశారు. అనంతరం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "ఆలోచనల నుంచి ప్రపంచ స్థాయి పరిష్కారాల దాకా స్పష్టమైన అమలు మార్గాన్ని 'ఐకమ్' అందిస్తుంది. ప్రభుత్వ వ్యవస్థలో ఉండి కూడా స్వయంప్రతిపత్తితో పనిచేసే దీని నిర్మాణం ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుంది" అని తెలిపారు. 'ఎజెంటిక్ ఏఐ యుగంలో బాధ్యతాయుత స్వయంప్రతిపత్తి' అనే అంశంపై నిర్వహించిన చర్చకు ఐకమ్ వ్యవస్థాపక సీఈవో నాగార్జున సమన్వయకర్తగా వ్యవహరించారు.

### ఇవీ ఐకమ్ లక్ష్యాలు

భారీ స్థాయిలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, ఏఐ-ఫస్ట్ స్టార్టప్‌ల వేగవంతమైన అభివృద్ధి , పరిశోధన-పరిశ్రమల మధ్య బలమైన అనుసంధానం , భారీ డేటాసెట్‌లు, అత్యాధునిక కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన , 'ఐకమ్' ఆవిష్కరణ సందర్భంగా దావోస్‌లో ప్రపంచస్థాయి సంస్థలతో ఏఐ ఆధారిత అంశాలపై వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

పియర్సన్: బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, ప్రచురణ సంస్థ ఇది. ప్రపంచ ప్రమాణాల ఏఐ అకాడమీగా దీనికి గుర్తింపు ఉంది. ఈ ఒప్పందం ద్వారా ఏఐ శిక్షణ, పాఠ్యప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది.

దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్(డీఎంసీసీ): తెలంగాణ-దుబాయ్ స్టార్టప్ కారిడార్. ఈ ఎంఓయూ ద్వారా రెండు దేశాల స్టార్టప్‌ల అభివృద్ధికి అవకాశాలను అన్వేషించనున్నారు. రెండు దేశాల మార్కెట్లు, ఎకో సిస్టమ్‌లపై అవగాహన కల్పిస్తారు. బ్లేజ్ ఇంక్: అత్యాధునిక ఏఐ కంప్యూటింగ్ ఆర్అండ్‌డీ కేంద్రం... ఏఐ కోల్యాబ్(మెడ్‌స్టార్-జార్జ్‌టౌన్): హెల్త్‌కేర్ అండ్ లైఫ్ సైన్సెస్ పరిశోధన... జర్నీ: ఏఐ ఆధారిత డిజైన్ అండ్ ఇమర్సివ్ డిజిటల్ అనుభవాల కేంద్రం.

# పోలవరం పనులు భేష్

అమరావతి: 'పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మా ఐదో పర్యటనకు, ఈ ఆరో పర్యటనకు మధ్య ఎంతో పురోగతి కనిపిస్తోంది. గడిచిన మూడు నెలల్లో ప్రాజెక్టు పనుల్లో మంచి ప్రగతి ఉంది. 2026 జూన్ వరకు డయాఫ్రం వాల్ పూర్తి చేయలేమని అప్పట్లో బావర్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. ఇప్పుడు ఫిబ్రవరి నాటికే డయాఫ్రం వాల్ పూర్తి కాబోతోంది' అని ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విదేశీ నిపుణులు హించ్‌బెర్గర్, డేవిడ్ బి పాల్, ఫ్రాంకో డి సిస్కోలు ప్రశంసించారు. పోలవరంలో మూడు రోజుల సమీక్షల అనంతరం గురువారం రాజమహేంద్రవరంలో ప్రాజెక్టు అథారిటీ కార్యాలయంలో వారు అధికారులతో సమావేశం నిర్వహించారు. మూడు రోజుల సమావేశం వివరాలను మరోసారి పునఃశ్చరణ చేసి మౌఖికంగా వారి అభిప్రాయాలను తెలియజేశారు.ప్రధాన డ్యాంలో వాడుతున్న ఇసుక, రాయి, క్లే తదితర మెటీరియల్ నాణ్యత బాగుందని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుతం గ్యాప్ 1 ప్రధాన డ్యాం నిర్మాణానికి అవసరమైన ఆకృతులకు ఆమోదం ఉంది. గ్యాప్ 2 ప్రధాన డ్యాంకు సంబంధించి ఇసుక రీచ్‌లో 23 అడుగుల వరకు ఆకృతులకు ఇప్పటికే ఆమోదం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పనులు పూర్తయ్యేసరికి జూన్ వరకు సమయం పడుతుంది. గ్యాప్ 2 ప్రధాన డ్యాం బంకమన్ను రీచ్‌లో ఆకృతులకు సంబంధించిన అంశాలపై గడిచిన మూడు రోజులు చర్చలు జరిపారు. ఈ ఆకృతులకు సంబంధించి సూత్రప్రాయంగా మౌఖికంగా విదేశీ నిపుణులు ఆమోదం తెలిపారు. 'పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని మా ఐదో పర్యటన సమయంలో ఉన్న లక్ష్యం. తాజాగా ఈ లక్ష్యాన్ని 2027 జూన్‌కు మార్చారు. అప్పటిలోగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసే సామర్థ్యం మీకు ఉంది. ఆ సామర్థ్యం కనబరుస్తున్నారు' అని విదేశీ నిపుణులు పేర్కొన్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం: ఇరాన్

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారుల ఉరిశిక్షలు ఆగిపోయాయని ట్రంప్ పేర్కొనడంపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది తీవ్రంగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు. నిరసనకారులకు సామూహికంగా మరణ శిక్షలు విధించాలనే నిర్ణయమే ఇరాన్ ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదని మొవాహెది తెలిపారు. ఎవరికీ ఉరిశిక్షలు విధించలేదని, అరెస్టయిన వారి సంఖ్య కూడా ట్రంప్ చెప్పినంత పెద్దగా లేదన్నారు. ఈ విషయంలో తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియాను ఆయన కోరారు. ఇదే అంశంపై ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌లో వందల మంది నిరసనకారులకు విధించబోయే ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి కారణంగా అక్కడి అధికారులు రద్దు చేశారని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవని, తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తూ, అవి వాస్తవానికి దూరమని స్పష్టం చేసింది.

## అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారు : వెంకయ్యనాయుడు

మొదటి పేజి తరువాయి

శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం రామోజీరావు చేసిన కృషిని కొనియాడారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

## కాంగ్రెస్‌లో దండుపాళ్యం ముఠా..
## మేం ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు

మొదటి పేజి తరువాయి

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఈ కేసులో సిట్ విచారణ బయల్దేరే ముందు తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, కీలక నేతలతో భేటీ అయ్యారాయన. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోంది. ఉద్యమంలోంచి పుట్టిన పార్టీ బీఆర్‌ఎస్. ఎన్నికేసులు పెట్టినా భయపడకుండా పోరాడిన నాయకత్వం మా పార్టీది. రాష్ట్రం కోసం రాజీలేని పోరాటాలు చేశాం. అనుక్షణం ప్రజలు, రాష్ట్రం కోసమే పని చేశాం. ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత కేసీఆర్‌ది. కావాలనే బురద చల్లడం, హింసించడం మేం ఏనాడూ చేయలేదు. మేం ఎప్పుడూ టైం పాస్ కార్యక్రమాలు చేయలేదు అని కేటీఆర్ అన్నారు. పిచ్చోడి చేతిలో రాయిలా.. అసమర్థుడి జీవన యాత్రలా కాంగ్రెస్ పాలన ఉంది. ఒక్కో రోజు ఒక్కో డ్రామాతో నెట్టుకొస్తున్నారు. మేం ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. అక్రమ, అనైతిక పనులు చేయలేదు. అయినా నాపై తీవ్ర వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. ఇందుకు ఎవరు బాధ్యులు? రేవంతా? అధికారులా?. నేను డ్రగ్స్ తీసుకుంటానని.. హీరోయిన్లతో సంబంధాలు ఉన్నాయని దిక్కుమాలిన వార్తలు రాయిస్తున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పదేళ్లపాటు రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పని చేశా. ప్రభుత్వం పోలీసులు కలిసి గత రేండేళ్లుగా.. అంతులేని కథలా ఫోన్ ట్యాపింగ్ కేసును నడిపిస్తున్నారు. ఎంక్వైరీలకు భయపడేది లేదు. ఈ కేసుతో నాకేం సంబంధం లేదు. అయినా పిలిస్తే 10సార్లు విచారణకు వెళ్తా.. సింగరేణిలో వేల కోట్ల కుంభకోణం జరిగిందని హరీష్‌రావు చెప్పారు. ఆ కుంభకోణంలో సీఎం రేవంత్‌రెడ్డి బామర్ది సృజన్ రెడ్డిది కీలక పాత్ర. సింగరేణితో సీఎం రేవంత్ ఎలా ఫుట్‌బాల్ ఆడుతున్నారో హరీష్ వివరించారు. అలా మాట్లాడినందుకే నోటీసులు ఇచ్చారు. సిట్ నోటీసులు, విచారణ టైంపాస్ ప్రోగ్రాం అని కేటీఆర్ అన్నారు. మా ప్రభుత్వం ఏం తప్పు చేసిందని అడుగుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని చెప్పగలరా?. కాంగ్రెస్ ప్రభుత్వంలో దండుపాళ్యం ముఠా ఉంది. వాళ్ల దోపిడీ బయటపెడతామనే నోటీసులు, విచారణ పేరిట ఇబ్బంది పెడుతున్నారు. రేవంత్‌కు, ఆయన తొత్తులుగా ఉన్న పోలీసులను వదిలేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రశ్నిస్తూనే ఉంటాం.. అని కేటీఆర్ అన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నేటిశుభోదయ-గోకవరం.: విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు శుక్రవారం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కరిబండి వెంకటేశ్వరరావు, పసల గణేష్, దేశాల నరేష్, తాటికొండ సురేష్, మండల సోషల మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ, కంబాల త్రిమూర్తులు, మళ్ల ఆదిశేషు, మండే గౌతమ్, తుమ్మల బుజ్జి, పదిలం చక్రరావు, సుభద్ర, సత్యవతి, ధారశ్రీను, పిల్లి శ్రీ హర్ష, కేబుల్ రాజు, బాత అనంద్, చిన్నరాజు, దండంగి వీరబాబు, జక్కల వెంకన్న, పల్లపు శివ, నొక్క రాజు, అభి, కాకర దుర్గారావు, బుల్లబ్బాయి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## సూదికొండలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం లోని సూదికొండ గ్రామంలోమండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు




పి.వి.ఎస్.ఎస్ .డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు బి రాంబాబు, గ్రామ పెద్దలు, యువకులు విద్యార్థులు పాల్గొని ముగ్గుల పోటీలు నిర్వహించి, ర్యాలీ ద్వారా ఓటు యొక్క విలువను వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## యస్ఐ ఎం.అర్జున్ రాజు ను మర్యాద పూర్వకంగా కలిసిన దళిత నాయకులు




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): లాయర్ శిరసాని ప్రకాష్ ఆధ్వర్యంలో విస్సన్నపేట పోలీస్ స్టేషన్ నందు నూతనముగా భాద్యలు తీసుకున్న యస్ఐ యం అర్జున్ రాజు ను స్థానిక మండల దళిత నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేసి సాలువాలతో ఘనంగా సత్కరించి పూల మాలలతో ఘన సత్కారం నిర్వహించారు అనంతరం అర్జున్ రాజుతో మాట్లాడుతూ సిరసాని ప్రకాష్ విస్సన్నపేటలో నూతన భాధ్యతలు తీసుకొని కొన్ని గంటల సమయమే అయినప్పటికీ ట్రాఫిక్ మరియు ఇతర విషయాలలో ప్రజలతో చిరునవ్వుతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ చక్కని స్నేహపూర్వక శైలితో వ్యవహరించటం నిన్న రాత్రి నుండి వ్యవరిస్తున్న విధానం భాగుందని చట్టపరమైన విషయాలలో రాజీపడాల్సిన అవసరం లేదని అందరికి న్యాయం జరిగేలా వివాదారహితంగా మీ ప్రయాణం కొనసాగాని కోరుకుంటూ న్యాయపరమైన విషయాలలో చట్టానికి లోబడి మీరు చేసే ఉద్యోగ విషయలో మా వంతు న్యాయపరమైన సహకారం ఉంటుందని అలాగే మీరు కూడా అదే విధంగా న్యాయపరమైన సందర్భాలలో సహజరించాని వినయ పూర్వకంగా మా తరపున విన్నవించుంకుంటున్నా మన్నారు,ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గొర్రె లాజరస్,ముంగా జయరాజు,వీర్ల కిషోర్,కోపల్లి జైకర్,సగ్గుర్తి దాస్,తుడం ఎలీషా,వీర్ల అమిత్,కృష్ణ చైతన్య, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పుట్టినరోజు సందర్బంగా రాయల సుబబ్బారావు గారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరన్ని ఏర్పాటు చేసిన అనుమోలు శివబాజీ




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): రాష్ట్ర వ్యాప్తంగా ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన తెలుగు తమ్ముళ్లు విస్సన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో తెలుగుతమ్ముళ్లు కూటమి నాయకుల నడిమ భారీ కేక్ కట్ చేసి కార్యక్రమం జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యకులు రాయల సుబ్బారావు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తుంటే ఎంతో మంది అవహేళన చేశారు కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంలో నారా లోకేష్ ప్రధమ భూమికగా నిలిచారని అన్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు అనుమోలు శివబాజీ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టనష్టాలు స్వయంగా తెలుసుకొని ఆ నాటి ప్రజల సమస్యలను జ్ఞాపకం పెట్టుకొని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని గతం ప్రభుత్వంలో ఐటి శాఖ మంత్రిని చూశాము ఇప్పుడున్న ఐటీ శాఖ మంత్రి లోకేష్ ను చూస్తున్నాము ప్రతి క్షణం విశ్రాంతి అనేది లేకుండా నిరంతరము కష్టపడుతూ రాష్ట్రంలోనే కాకుండా విదేశాల్లో పర్యటిస్తూ ఐటి కంపెనీలను గూగుల్ కంపెనీలను తీసుకువస్తున్నారని ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారాలు చేయండి మీకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తాము అని హామీ ఇస్తూ కొన్ని లక్షల మంది నిరుద్యోగ యువతలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో నిరంతరం కష్టపడుతున్నారని మన యువ నాయకులు రాబోవు తరానికి పునాదులు వేస్తున్న నారా లోకేష్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానాని అన్నారు సేవ వాలంటరీ బ్లడ్ సెంటర్ సత్తుపల్లి వారి ద్వారా తెలుగు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో రక్తదానం చేసినారు అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బండి వెంకటేశ్వర్లు కు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ వాసి, మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్?సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నామ వెంట బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు కొత్త దిశను చూపుతున్న మంత్రి నారా లోకేష్

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 23:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే టిఎన?స?ఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ టి ఎన్ ఎస్ ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆదేశాల మేరకు.. కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో మంత్రి నారా లోకేష్ పేరుపై అర్చన చేయించి 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది... సవిందర్ చౌహాన్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ..యువ నాయకత్వానికి ప్రతీక, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు!?తెలుగుదేశం పార్టీ వారసత్వాన్ని గర్వంగా మోస్తూ, ఆధునిక రాజకీయాలకు కొత్త దిశను చూపుతున్న ధీశాలి లోకేష్ . కేవలం పేరుతో కాకుండా, తన



పనితీరుతో రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.?విద్యా, ఐటీ, నైపుణ్యాభివృద్ధి.. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే కీలక రంగాలపై స్పష్టమైన దూరదృష్టితో ముందుకెళ్తున్నారు.

**యువతకు అండగా..**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా, వారి ఆశయాలకు స్వరం ఇస్తూ ప్రజాక్షేత్రంలో నిరంతరం శ్రమిస్తున్నారు.

**బాధ్యతాయుత పాలన..**

నిరంతర కృషి, పారదర్శకమైన నిర్ణయాలతో కొత్త తరం నమ్మకానికి నిలువెత్తు రూపంగా నిలిచారు. రాష్ట్రాభివృద్ధి పథంలో మీ నాయకత్వం మరిన్ని వెలుగులు నింపాలని, మీరు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో డిజె శివకుమార్, మురళీధర్, సాయిరాం, చౌట గణేష్, జయేందర్, పరమేష్, మహేష్, వినయ్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితాన్ని దేశ సేవకే అంకితం చేసిన మహా నాయకుడు నేతాజీ

### ‘ విజ్ఞాన్’ లో ఘనం గా సుభాష్ చంద్రబోస్ జయంతి

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: జీవితమంతా దేశసేవకే అంకితం చేసిన మహా నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని 13 వ నెంబర్ బస్తీ లో గల ‘విజ్ఞాన్’ విద్యాసంస్థ లో శుక్రవారం నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటం లో నేతాజీ చూపిన అసమాన ధైర్యం, త్యాగం ఆయన దృఢసంకల్పానికి ప్రతీకగా నిలిచాయని, మహాత్మా గాంధీ సిద్ధాంతాలపై గౌరవం ఉన్నప్పటికీ విప్లవ మార్గమే సరైనదని నమ్మారని, బాల గంగాధర్ తిలక్ మరియు చిత్తరంజన్ దాస్ ల ప్రభావం తో పోరాటం సాగించారని అన్నారు. 1938, 39 లో రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాష్ చంద్రబోస్ తరువాత గాంధీజీ తో విధానపర విభేదాల వల్ల కాంగ్రెస్ ను విడిచిపెట్టి ‘ ఫార్వర్డ్ బ్లాక్ ‘ స్థాపించి ఉద్యమం కొనసాగించారని వివరించారు . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ




మాట్లాడుతూ నేతాజీ 1943 లో సింగపూర్ లో ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి విప్లవ మార్గంలో బానిస సంకెళ్ళ నుండి దేశమాత ను విముక్తం గావించుటకు తీవ్రంగా శ్రమించారని , ‘ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను’ అనే నినాదాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. భారతదేశాన్ని దాస్య విముక్తం చేయటం లో సుభాష్ చంద్రబోస్ నిష్ఠ, సంకల్పం, చిత్తశుద్ధి నేటికీ ప్రజలకు ప్రేరణగా నిలిచాయని ఉటంకించారు. విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య తన ప్రసంగంలో నేతాజీ గురించి చంద్రచూడ్ ఘోష్




రాసిన ‘ ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ ఆన్ ఇన్కన్వీనియెంట్ నేషనలిస్ట్ ‘ అనే అత్యంత ప్రామాణిక గ్రంథం సారాంశాన్ని వివరిస్తూ జాతీయవాదం మానవజాతి అత్యున్నత ఆదర్శాలతో కూడుకొన్నదని, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు భారత జాతీయస్ఫూర్తికి తగవని బోస్ నమ్మారని తెలిపారు. నేతాజీ అనుసరించిన సాంప్రదాయేతర స్వాతంత్ర్య సాధన మార్గాలు నాటి రాజకీయ వర్గాలకు అసౌకర్యాన్ని కల్గించినందువల్ల ఆయనను ‘ అసౌకర్య జాతీయవాది ‘ గా పిలిచారని పేర్కొంటూ దార్శనికత, లౌకికవాదం, దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధి పై ఆయనకు గల అపారమగు అవగాహన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ‘చిరయశస్వి’ గా మార్చాయని తెలియజేసారు.

## టేకులబోరులో ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం



### ప్రజలకు చేరువకానున్న పాలన..



కూనవరం: జనవరి23: (నేటి శుభోదయం): మండల కేంద్రమైన కూనవరం సమీపంలోని టేకులబోరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపీడీవో కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఒకప్పుడు హాస్టల్?గా ఉన్న భవనాన్ని అధికారులు అన్ని వసతులతో కార్యాలయంగా ముస్తాబు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.

**ఘనంగా ప్రారంభోత్సవం**

ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూనవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, ఎమ్మార్వో ధర్మేంద్ర, ఎంపీడీవో ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం, మరియు మండల జడ్పిటిసి గుజ్జ విజయ గారు కలిసి కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.

**హాజరైన ప్రముఖులు**

ఈ ప్రారంభోత్సవ వేడుకలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు:

జనసేన పార్టీ: మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుడుగుల బద్రి.

తెలుగుదేశం పార్టీ: ఉమామహేశ్వరరావు, పొడియం అప్పారావు.

**ప్రజలకు పెరగనున్న సౌలభ్యం**

గతంలో దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చే కూనవరం మరియు టేకులబోరు గ్రామస్తులకు, ఇకపై ఎంపీడీవో కార్యాలయ సేవలు ఇంటి వద్దకే అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ పథకాలు, పరిపాలనాపరమైన పనుల కోసం స్థానికులు ఈ కార్యాలయాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. కొత్త కార్యాలయ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టండి

### ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడండి

### సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

### ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభ జెడ్పీ సెంటర్ నుండి భక్త రామాదాస్ కళాక్షేత్రం వరకు భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ

ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ శక్తులు కలిసి దేశానికి బిగిస్తున్న కుల మతోన్మాద ఫాసిస్ట్ పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి, యువతపైనే ఉన్నదని సిపిఐ




(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా జెడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ మీదుగా వేలాది మంది విద్యార్థులు బిగి పిడికిలి జెండాలు చేతబట్టి, జీనా హైతో మర్ నా సిఖో-కదం ఫర్ లడ్ నా




సిఖో అని గర్జిస్తూ ఖమ్మం పురవీధుల్లో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళక్షేత్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అధ్యక్షతన “విద్యార్థి బహిరంగ సభ” జరిగింది. ఈ బహిరంగ సభలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని ప్రజాస్వామిక వాదులను,ప్రశ్నించే గొంతులను, దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర పాలనలో ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీలో చేసిన చట్టాలు, తీసుకువచ్చిన సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు నేటికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైనాయని తెలిపారు. దేశంలో ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి, జైలు పాలు చేస్తూ, చిత్రహింసలు పెడుతూ, చివరికి ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ,ఆదివాసి గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో మతం ముసుగులో స్త్రీలపై దాడులు, అత్యాచారాలు చేసిన వారిని, బ్యాంకులను కొల్లగొట్టి ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయిన బడా బాబులకు బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం- 2020 ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు లేకుండానే తీసుకువచ్చి భారతీయ విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయకరిస్తూ భావి భారత పౌరులను కుల, మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే భారత విద్యార్థి ,యువత శక్తి యుక్తులను నిర్వీర్యం చేస్తూ, దేశంలో బ్రాహ్మణీయ మనువాద తిరోగమన విధానాలను పున ప్రతిష్టించే చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. నేటి విద్యార్థి ,యువత సమాజంలో పాలకులు తీసుకు వస్తున్న దేశ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలన్నారు. విద్యార్థి అమరవీరుల పోరాట




స్ఫూర్తితో ప్రగతిశీల సమాజాన్ని స్థాపించుకోవాలని , ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, గణేష్, సహాయ కార్యదర్శి సాయి, సురేష్, వి.వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, జే.ఎన్.యు.ఢిల్లీ పి.డి.ఎస్.యు. విద్యార్థినేత తిరుపతి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,




రాష్ట్ర నాయకులు అంగడి కుమార్, మునిగేల శివ ప్రశాంత్, బి.అజయ్, వి.కావ్య, పి.అనూష, దీక్షిత, సీతారాం, నాగరాజు, సాయి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్పోర్టులో బుల్లెట్ కలకలం




రాజేంద్ర నగర్,జనవరి23(, నేటి శుభోదయ):శంషాబాద్ ఎయిర్పోర్టులో బుల్లెట్ కలకలం రేగింది.ఎయిర్ పోర్ట్ అవుట్ పోస్ట్ ఇన్స్పెక్టర్ కనకయ్య సంపతి తెలిపిన వివరాల ప్రకారం..మధ్యప్రదేశ్ కు చెందిన నాథూరామ్ తిరుపతిలో దైవదర్శనం చేసుకొని శంషాబాద్ మీదుగా తన స్వస్థలానికి వెళ్తున్నాడు.ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్పోర్టులో అతని లగేజీని తనిఖీ చేయగా అందులో ఒక బుల్లెట్ లభ్యమయింది.సిఐఎస్ఎఫ్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని ఎయిర్ పోర్టు పోలీసులకు అప్పగించారు.నాథూరామ్ కు లైసెన్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.పొరపాటున అతడు లగేజీలో ఉన్న దుస్తుల్లో బుల్లెట్ ను పొరపాటున తీసుకొచ్చినట్లు గుర్తించారు.ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముందు రాజకీయ సమీకరణాలకు కొత్త మలుపు

### బిజెపిలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త అడువాల సురేష్



మంచిర్యాల జనవరి 23, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్?లో అడువాల సురేష్ తన అనుచరులతో కలిసి బిజెపిలో చేరడం రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఇతర పార్టీలకు మింగుడుపడని పరిణామంగా మారింది. శుక్రవారం మంచిర్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేరబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అడువాల సురేష్ అధికారికంగా బిజెపిలో చేరారు. అడువాల సురేష్ మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. ఆయన తపస్వి ఇంఫ్రా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్?గా పనిచేస్తూ, సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు సహాయం, సామాజిక కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో చురుకైన పాత్ర పోషించడం వల్ల పట్టణంలో సురేష్?కు విస్తృత స్థాయిలో మంచి పేరు ఉంది. ప్రజాసేవను మరింత విస్తృతంగా చేయాలనే లక్ష్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్న సురేష్, బిజెపి సిద్ధాంతాలు, అభివృద్ధి విధానాల పట్ల ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు వెల్లడైంది. ముఖ్యంగా 56వ డివిజన్?తో పాటు మంచిర్యాల పట్టణంలో ఆయనకు ఉన్న పట్టుదలైన అనుచరగణం బిజెపికి అదనపు బలంగా మారనుంది. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అడువాల సురేష్ చేరిక బిజెపి వ్యూహాలకు ఊపునివ్వడమే కాకుండా, ఇతర రాజకీయ పార్టీల్లో కలవరం రేపుతున్న అంశంగా రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్థానిక కార్యకర్తలు, అడువాల సురేష్ అనుచరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులకు శ్రీకారం చుట్టిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి



బోనకల్ :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ లాంఛనంగా ప్రారంభం పలికారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామ పరిధిలో మట్టి పనులు, కాలువల శుభ్రత, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య అభివృద్ధి వంటి పలు పనులను దశలవారీగా అమలు చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉపాధి కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని, పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని సర్పంచ్ బానోతు జ్యోతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఈ చర్యపై గ్రామస్థులు సర్పంచ్?ను అభినందించారు.



# సమాజ సేవ చేసేందుకు దూకుడు

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం
### కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదంతోనే మిన్నంటిన ఆత్మవిశ్వాసంతో ముందుకు

వైరా, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టునుందనే విషయం సూస్పష్టమవుతుంది. సామాజిక స్పృహ, చైతన్యం కలిగిన వ్యక్తులకు ఈసారి అవకాశం ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాజకీయాలపై, సామాజిక పరిస్థితులపై ఆసక్తి అనుభవం కలిగిన వ్యక్తుల వైపు కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ కుటుంబ నేపథ్యం లేనప్పటికీ ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, వైరా నియోజవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఆశీర్వాదంతో నాలుగో వార్డ్ లో సామాజిక సేవ చేయాలని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పానేం లలిత భాస్కర్ రావు. కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన పానేం లలిత, భాస్కర్ రావు ని చూసి నాలుగో వార్డ్ ప్రజలతో పాటు పలువురు ఫిదా



అవుతున్నారు. ఇటువంటి నాయకులకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ఎంతోమందిని ఆదరించి ఓట్లు వేసి గెలిపించి నాయకులుగా సమాజం లో గొప్ప నేతలుగా తయారు చేశామని,ఈ ఒక్కసారి ఎస్సీ మహిళా రిజర్వేషన్ ఆశావాహుడైన పానేం లలిత, భాస్కర్ కు నాలుగో వార్డ్ టికెట్ కేటాయిస్తే తమ మద్దతును కచ్చితంగా ఆయనకే ఇచ్చేందుకు సర్వత్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆ జాబితాకు చెందిన వ్యక్తే పానేం లలిత భాస్కర్ రావు గత 30 సంవత్సరాల నుంచి రాజకీయ ఆరంగ్రేటం చేసి న నాటినుంచి ప్రజాసేవ చేయాలనే ఏకైక అరుణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు పానేం లలిత,భాస్కర్ రావు వార్డుల్లో నీ ప్రజలను కలుస్తూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు తను ఆశీర్వచాలంటూ పలువురిని కోరుకుంటున్నారు ఆయన ఎంతోమందికి ఓట్లు వేసి, పిలిపించి తమ ఓట్లతో గొప్ప నాయకులుగా విలువ ఇచేందుకు కృషి చేశామని ఒక్కసారి పానేం లలితభాస్కర్ రావు కు అవకాశం ఇవ్వాలంటూ ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఎస్సీ సామాజిక వర్గంలో మహిళకు కేటాయించిన తన భార్యను పోటీలో ఉంచేందుకు తను సిద్ధంగా ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం. సామాజిక స్పృహ కలిగిన నాయకుని గెలిపించాలని ఆసక్తి చూపే ఆశావాహులకే కాంగ్రెస్ పెద్దలు మద్దతు ప్రకటించాలని విషయంపై వారు కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కాంగ్రెస్ పెద్దలు ఆశీర్వదిస్తే ప్రజల అభిమానం ఆశీర్వాదంతో ప్రజా సేవ చేసుకునే భాగ్యం తనకు ఇవ్వాలని పానేం లలితా భాస్కరరావు కోరుతున్నారు.

## మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### తండ్రికి తగ్గ తనయుడు రాష్ట్ర భవిష్యత్ కు భరోసా నారా లోకేష్!
### మంత్రిగా విజయవంతమైన పాలన
### యువగలం ద్వారా ప్రజలకు దగ్గరైన లోకేష్
### తండ్రి ఆశయాలకు నిజమైన వారసుడిగా ఎదిగిన యువనేత.
### ప్రజల మధ్యే నాయకత్వం
### పార్టీకి ఫ్యూచర్ లీడర్
### ప్రజాదర్బార్ - గ్రీవెన్స్ పరిష్కారం
### యువ నాయకత్వాన్ని తీర్చిదిద్దిన నేత
### విద్య - విజన్ - రాజకీయ ప్రవేశం

నేటి శుభోదయం దేవి పట్నం జనవరి 23: దేవీపట్నం మండలం ఇందుకూరుపేట తెలుగుదేశం కార్యాలయం నందు



ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు వారు మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యనభ్యసించిన నారాలోకేష్,గ్లోబల్ ఎక్స్పోజర్ను రాష్ట్రాభివృద్ధికి అన్వయించడంలో ముందున్నారు. రాజకీయాల్లో అడుగుపెట్టిన నాటి నుంచే ప్రజాసమస్యలపై లోతైన అవగాహన, స్పష్టమైన కార్యాచరణతో ప్రత్యేకతను చాటుకున్నారు.

### ఎమ్మెల్యేగా రికార్డు విజయం

మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రికార్డు స్థాయి భారీ మెజార్టీతో గెలుపొందడం ద్వారా నారా లోకేష్ తన రాజకీయ స్థాయిని నిరూపించారు. ప్రజల నమ్మకానికి ప్రతిరూపంగా నిలిచిన




ఈ విజయం, ఆయనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం.

### మంత్రిగా విజయవంతమైన పాలన

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నారా లోకేష్ పాలనలో పారదర్శకత, వేగం, ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పరిశ్రమలు, పెట్టుబడులు రప్పించడంలో కీలక పాత్ర, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానాలు, డిజిటల్ గవర్నెన్స్?కు పెద్దపీట, రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో ముందంజ, దేశ విదేశాల్లో పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ, ఆంధ్రప్రదేశ్?ను ఇన్వెస్ట్?మెంట్ డెస్టినేషన్?గా మార్చడంలో నారా లోకేష్ అమోఘమైన పాత్ర పోషిస్తున్నారు.

### విదేశాల్లో రాష్ట్ర ప్రతిష్ఠ

అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్?కు గుర్తింపు తీసుకురావడంలో నారా లోకేష్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. గ్లోబల్ సంస్థలతో చర్చలు, పరిశ్రమల స్థాపన, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన దూరదృష్టి ప్రశంసలు అందుకుంటోంది.

### కార్యకర్తలకు అండగా

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు. పార్టీ శ్రేణులతో నిరంతర సంభాషణ, సమస్యలపై తక్షణ స్పందన ఆయన ప్రత్యేకత. "కార్యకర్తే పార్టీకి ప్రాణం" అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపుతున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు.

### ప్రజాదర్బార్ -- గ్రీవెన్స్ పరిష్కారం

ప్రజాదర్బార్, గ్రీవెన్స్ సెల్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని, వెంటనే పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారు. సాధారణ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా నారా లోకేష్ ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, ఏఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు,కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ,క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీరవేంకట సత్యనారాయణ,అరకు పార్లమెంట్ అధికారిక ప్రతినిధి కారం పోచమ్మ,అరకు పార్లమెంట్ కొమరం మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు అడబాల వీరభద్రం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్నదోర,ఐటీడీపి మండల అధ్యక్షులు మద్దేటి అంజిరెడ్డి,ఐటీడీపి ప్రధాన కార్యదర్శి తాళ్లూరి కుటుంబారెడ్డి,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మిర్తివాడ వీరబాబు,మండల ఆర్గనైజేషన్ కార్యదర్శి కొనుతుల చిట్టిబాబు, మండల ప్రచార కార్యదర్శి పిరుగని ఏసు, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, తెలుగు యువత కార్యదర్శి కమిశెట్టి శ్రీను,మండల



రైతు కార్యదర్శి గానిశెట్టి వీరబాబు, ఇందుకూరుపేట సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరావు మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి బూత్ ఇంచార్జ్ పుట్టపల్లి మల్లేశ్వరరావు,బూత్ ఇంచార్జ్ పాతాళ పండు,ఇందుకూరు పేట గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుల వాసు, మంటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు రాచ శ్రీను కొండమోదలు గ్రామ కమిటీ అధ్యక్షులు కొనుతుల బాబురావు ఇందుకూరు గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధా శ్రీనివాస్ రావు,శరభవరం గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కాల భూరయ్య గారు,మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాస్,జోగి చిన్న కాసు,బూత్ ఇంచార్జ్ యాంద్రా ఆంజనేయులు,మండ సతీష్, కోసు శాంతకుమారి,అడ్డాల వెంకటలక్ష్మి,గుర్రం శివ,ఈత శివాజీ,కొమ్మాన శ్రీను,గార్లంక సూర్యారావు,పంది అరవలరాజు,పెనుముచ్చు భవాని,పుదు రాజు,మహిళ కార్యకర్తలు,నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
### ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు
### నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
### త్వరలో మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు నగరంలో మంజూరు
### ఖమ్మం 4వ డివిజన్ నందు నిర్మించిన బాలాజీ నగర్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని అన్నారు. మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత




నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల



43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు. ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశువులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి



చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థినికి చేయూత



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిరుపేద విద్యార్థిని ఉన్నతవిద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది. భారత స్వాతంత్రోద్యమ కాలంలో యువతకు స్ఫూర్తిగానిలిచిన నేతాజీ సుభాష్చంద్రబోస్ జయంతి సందర్భముగా నిరుపేద విద్యార్థిని ఉన్నత విద్యకు అండగా నిలిచిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. వైరా మండలం అష్ణగుర్తికి చెందిన కొమ్మోజిపిఏసోబు, బాలకుమారి దంపతుల కుమార్తె అయిన కవిత నర్సింగ్ చదువుకు చేయూతకై అభ్యర్థించగా, పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అండగానిలిచింది. ఖమ్మం నగరానికి చెందిన మచ్చా కోటేశ్వరమ్మ ఆర్థిక సహకారంతో కృషిభవన్లో జరిగిన కార్యక్రమంలో ఇరవైవేల రూపాయల చెక్కు ను ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, దాత కోటేశ్వరమ్మ అందించారు. ఈకార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లా నాయకులు రాయలరవికుమార్, కనపర్తి నాగప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సిహెచ్ విజయలక్ష్మి, మద్దినేని ప్రసాదరావు, బాలకుమారి పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో సమస్యల వెల్లువ!..

## ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి విన్నపం!..

## సి.పి.ఎం,పార్టీ బృందం!..





వి.ఆర్.పురం,జనవరి23(నేటి శుభోదయ ప్రతినిధి)రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని వి.ఆర్.పురం,మండల కేంద్రంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం ప్రజలసమస్యల విన్నపాలతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ప్రజలనుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా సి.పి.ఎం,పార్టీ బృందం,మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిమండలంలోని ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పోలవరం నిర్వాసితులసమస్యలు పోలవరంప్రాజెక్టువల్ల ముంపుకుగురౌతున్న గ్రామాల్లోని నిర్వాసితులకు అందాల్సిన ఆర్"అండ్"ఆర్,ప్యాకేజీని తక్షణమే అమలుచేయాలని కోరారు. మండలంలో నిమారుమూల గ్రామాలకు,రహదారి సౌకర్యం, తాగునీటిసరఫరామెరుగుపరచాలని విన్నవించారు. వైద్యం,విద్య,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరతను తీర్చాలని,గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలనుపెంచాలని పెద్దమట్టపల్లి నుండి నర్సింగ్పేట వరకు తవ్వి వదిలేసిన రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని,అన్నవరంవాగు పై శాంక్షన్ అయిన కొత్త వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే శిరీషాదేవి, మాట్లాడుతూ,ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతనిపేర్కొన్నారు. ముఖ్యంగా పోలవరంనిర్వాసితుల కష్టాలనుప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయంజరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మండలఅభివృద్ధికిసంబంధించి ప్రతీ ప్రతిపాదనను పరిశీలించి, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేలా అధికారులను ఆదేశిస్తానని, స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎం,పి.పి,కారం లక్ష్మీ, జడ్పి.టి.సి, వాళ్ళ రంగారెడ్డి,స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని,సర్పంచ్ వెట్టి లక్ష్మి,వివిధ గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సి,లు,సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు.సత్తిబాబు,పోడియం శ్రీరామ్ మూర్తి,నాయకులు కమ్మచిచ్చు సత్యనారాయణ, గుండె పూడి లక్ష్మణరావు,ప్రకాష్ రావు,హజరత్,తహసీల్దార్ సరస్వతి, ఎం.పి.డి.ఓ,ఇమ్మానియల్,ఎనర్జీసీ సిబ్బంది,వెలుగు సిబ్బంది,రేఖపల్లి, గ్రామస్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**(నేటి శుభోదయ):** నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక చైర్మన్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్, నూజివీడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అరాచకాలు, అకృత్యాలు, రౌడీయిజం తట్టుకోలేక ప్రజలు అవస్థలు పడుతుండగా నేనున్నానంటూ యువగళం పేరుతో రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసిన యువ నాయకులు నారా లోకేష్ ప్రజలకు అండగా ఉన్నట్లు వివరించారు. ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, జనసేన అధినేత, నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోదీ ల సహాయ సహకారాలతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నట్లు



చెప్పారు. అన్ని వర్గాల ప్రజల ఆర్థిక పురోభివృద్ధి, సంక్షేమం కోసం యువ నేత నారా లోకేష్ మహా యజ్ఞమే తలపెట్టినట్లు తెలిపారు. సాధారణంగా సమాజంలో గ్రామ వార్డు మెంబర్, సర్పంచ్ అయితేనే వారి కుమారులు, వారసులు తగ్గేదే లేదంటూ అన్నింట తామే ఉన్నామని హల్చల్ చేస్తుంటారని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ తాతగా, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు తండ్రిగా, వెండితెర తిరుగులేని తెలుగు హీరోగా వెలుగు పొందుతున్న మేనమామ బాలకృష్ణ ఇందరు ఉండగా వారి వారసులుగా ఎన్నడూ యువనేత నారా లోకేష్ మిడిసి పడలేదన్నారు. ప్రజా క్షేమం కోసం అనునిత్యం శ్రమించిన తీరు నేటితరం నాయకులకు ఆదర్శనీయమన్నారు. రాబోయే కాలానికి కాబోయే ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ఎదగాలని ఆకాంక్షించారు. జై చంద్రబాబు, జై జై లోకేష్ బాబు అంటూ నినాదాలు చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలకు చీరలను ఉచితంగా అందించారు.

## నమ్మిన నాయకుని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచన అనుచరుడి ఆత్మీయత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 8 వ డివిజన్ గోపాలపురంలో మెడిసిన్ చదువుతున్న విద్యార్థినికి వరుసగా నాల్గవ సంవత్సరం ఫీజుని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా అందించిన గొల్లపుడి రాం ప్రసాద్. మొదటి సంవత్సరం ఫీజు లక్షా ఇరవై వేలు అజయ్ చేతుల మీదుగా అందించిన సందర్భంలో ఆనాడు మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ విద్యార్థి ఎంబీబీఎస్ పూర్తి చేసే వరకు ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. స్వతహాగా రాజకీయాల్లో పువ్వాడ అజయ్ కుమార్ కు ప్రధాన అనుచరుడు కావడంతో గొల్లపూడి రాంప్రసాద్ ఆయన సూచనను సహృదయంతో స్వీకరించి ఎంబీబీఎస్ కు నాలుగు సంవత్సరాలు పూర్తయ్యే వరకు వైద్య విద్యకు అవసరమైన ఖర్చు ఆయన అందించారు. ఈ మొత్తాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రతి ఏడాది రాంప్రసాద్ ఆ విద్యార్థినికి అందించేవారు. దీనిలో భాగంగా చివరి ఏడాది ఫీజులు అజయ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం అందించగా, గొల్లపూడి రాంప్రసాద్ ను పువ్వాడ అభినందించారు. గొల్లపూడి రాంప్రసాద్ సేవానిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. కార్యక్రమంలో 8 వ డివిజన్ నాయకులు అశోక్, మోహన్, నరసింహ, శ్రీను, ఉపేందర్ పాల్గొన్నారు.

# 25 న ఖమ్మంలో ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్

## 8 రాష్ట్రాల నుంచి హాజరుకానున్న సీనియర్ మహిళ క్రికెటర్లు

## 25 న ఖమ్మంలో సీనియర్ ఉమెన్ టి 20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను అలరించనున్న ఇందిరాగాంధీ ఐదవ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయస్థాయి మహిళ క్రికెట్ పోటీల నిర్వహణ ఖమ్మం జిల్లాలో నిర్వహించుకోవడం తెలంగాణ సంప్రదాయంగా పరిడవిల్లుతోందని ఈనెల 25వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస?ర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏడు రోజులపాటు జాతీయస్థాయి ఇందిరాగాంధీ 5వ



సీనియర్ ఉమెన్ టి-20క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో సీనియర్ మహిళా క్రీడా మణులు 08 రాష్ట్రాల నుంచి హాజరు కాబోతున్నారని, ఐ.ఎన్ టీ యూ సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, ప్రముఖ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతిన్, ఆల్ ఇండియా ఉమెన్ టి 20 క్రికెట్ అసోసియేషన్ (ఏ డబ్ల్యు టి సి ఏ ) డైరెక్టర్ సందీప్ ఆర్య లు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం క్రికెట్ నెట్ మైదాన ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కోసం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ మైదానం ఇప్పటికే ముస్తాబు అయిందని వారన్నారు. ఇప్పటికే క్రీడా పోటీల నిర్వహణ కోసం పలువురు దాతలు ముందుకు రావడం శుభ సూచికం అని, వారికి త తరపున పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో భాగంగా వీక్షకుల కోసం డి.ఎన్. బి. న్యూస్ ఆధ్వర్యంలో నాలుగు కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారాలు ఉండబోతున్నాయన్నారు. ఈ టోర్నమెంట్లో 8 రాష్ట్రాల నుంచి సీనియర్ మహిళ క్రీడామణులు పాల్గొన నున్నారని చెప్పారు. , ఢిల్లీ, ఉత్తర్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, విదర్భ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్రాల సీనియర్ మహిళా క్రీడామణులు హాజరుకానున్నారన్నారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం నగరం లో జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ జరగడం రాష్ట్ర నికి గర్వ కారణం అన్నారు మహిళా లు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలి అన్న రు. క్రికెట్ క్రీడా లో అపార అనుభవం కలిగిన మహమ్మద్ మతీన్ నేతృత్వంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో చాకచక్యంగా క్రీడా పోటీలను విజయ పదంలో నడిపి, అపార అనుభవంతో ఈ క్రీడా పోటీలను మతీన్ జరుపనున్నారని పేర్కొన్నారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మహిళ ఎంపైర్లతోనే క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణ ఉండబోతుందన్నారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ అలరించబోతుందన్నారు. అనంతరం టోర్నమెంట్ బ్రోచర్ ను వారు ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఉర్దూగర్ షాది ఖానా చైర్మన్ షేక్. మజీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి, సీనియర్ క్రీడాకారుడు ఖాజా, ఇందిరా ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ సిరంశెట్టి వేణు, మహిళా సీనియర్ క్రీడాకారిణి సుభద్ర, పి శ్రీలక్ష్మి, ఆర్గనైజర్లు వీరేందర్, సిద్దు, నాగేశ్వరరావు, అఫిషియల్ అంపైర్స్ నైనా, ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వైభవంగా వసంత పంచమి వేడుకలు

### చిన్నారులకు అక్షరాభ్యాస ఉత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు సాంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులకు అక్షరాభ్యాస ఉత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పండితులు చిన్నారులతో కలిసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు మంగళకరంగా నిర్వహించి అనంతరం చిన్నారులకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస క్రతువును జరిపారు. చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడంతో పాఠశాల పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ చిన్నారులకు ప్రతి సంవత్సరం వసంత పంచమి వేడుకల సందర్భంగా అక్షరాభ్యాస ఉత్సవాన్ని తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొని అక్షరాభ్యాసం నిర్వహించుకోవడం



సంతోషంగా ఉందని తెలిపారు. ఈ వసంత పంచమి రోజునే పాఠశాల నూతన సంవత్సర ప్రవేశాలను ప్రారంభించామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలకు వెన్నుదన్నుగా నిలిచి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఎరా వివాన్ ద స్కూల్ విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాసనగర్ లో న్యూ ఎరా వివాన్ ద స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వసంత పంచమి వేడుకను పాఠశాలలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జ్ఞాన దేవత ఐన శ్రీ సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యా సంస్థ నిర్వాహకులు,పాఠశాల ప్రాంగణాన్ని పూల మాలలతో అలంకరించి అందంగా తీర్చిదిద్దారు. ఈ రోజు వారు పాఠశాలలో పూజలు నిర్వహించి,నూతన అడ్మిషన్ ఐన విద్యార్థులు కి అక్షర





అభ్యాసం కూడా చేపించడం జరిగింది. పిల్లలకి ఇందులో భాగం గా పాఠశాల ప్రిన్సిపాల్ కే. మురళి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. వారి విద్యా సంస్థలో నూతన అడ్మిషన్స్ ప్రారంభం అయినవీ అని తెలియజేయడం వారికీ చాలా సంతోషం గా ఉంది అని హర్షం వ్యక్తం చేసారు. కావున పిల్లల తల్లి తండ్రులు ఈ విషయాన్ని గ్రహించి పిల్లల భవిష్యత్తుకి బంగారు బాట వేయాలని కోరారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. హారిక మాట్లాడుతూ పాఠశాల అంటే ఒక క్రమశిక్షణ, క్రమపద్ధతి నేర్పే స్థలం అని అలాంటి పాఠశాల ఒక దేవాలయంతో సమానం అని, పాఠశాల లో పిల్లలు జ్ఞానం పొందే ప్రదేశం అని, సమయపాలన, క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్చుకోవడానికి పాఠశాల ఉత్తమ వేదిక అని వారు వ్యాఖ్యానించారు. పిల్లల భవిష్యత్తుకు పాఠశాల ఎన్నికే ముఖ్యం అని సరైన పాఠశాల లో పిల్లలని చేర్పించడం ద్వారా వారి పిల్లలు భవిష్యత్ కి బంగారు బాటలు వేసినట్లు గా వారు వ్యాఖ్యానించారు. ఈ పండుగ లో భాగం గా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ మానవహారం



వైరా,నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రమాదాలు నివారణ పై రింగ్ రోడ్డు సెంటర్లో మానవహారం చేపట్టారు ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ వినియోగించవద్దని కోరారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు వాహనదారులకు గులాబి పూలు అందించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు అనంతరం వైరా రింగ్ రోడ్డు సెంటర్ లో మానవహారం చేపట్టారు తల్లాడ మండల కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ర్యాలీ మానవహారం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర యాదవ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయపాల్ శీలం వెంకట నర్సిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మూళ్ళపాటి సీతారాములు,టౌన్ అధ్యక్షులు, ఏదునూరు సీతారాములు, కొణిజర్ల మండలం అధ్యక్షులు సూరంపల్లి రామారావు, కట్ల సంతోష్,పమ్మి అశోక్, కట్ల నాగరాజు, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్,సీఐ వెంకటప్రసాద్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ పోతునేని భూమేష్, ఎస్సై పి. రామారావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబు జన్మదిన వేడుకలు యాదగిరిగుట్టలో



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 23 (నేటి శుభోదయ)లోకేష్ బాబు నాయకత్వంలో యువనాయకత్వంతో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని ఆలేరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి రేగు బాలానర్సయ్య తెలియజేశారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భువనగిరి పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు గుండా బాస్కర్ మండల పార్టి అధ్యక్షులు మచ్చ నర్సింహాగౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షులు చైతర్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ముక్కర్ల శ్రీశైలం యాధవ్ ఉపాధ్యక్షులు కోలా వెంకటేష్ నాయకులు వామాల సత్యనారాయన శేషగిరి రావ్ దుర్గపతి కృష్ణ రాజసింగ్ తదితరులు పాల్గిన్నారు



## ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగపరచుకోవాలి

### - ప్రిన్సిపల్ కోట ఉషా



మంథని, జనవరి -23, నేటిశుభోదయ : ప్రభుత్వ కళాశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సీ) కోట ఉషా అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నడుస్తున్నాయన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, కాలానికి అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, యోగ, ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం



జరుగుతుందన్నారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉదయం సాయంత్రం సమయంలో సైతం స్టడీ అవర్స్ చేపడుతున్నామన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటుకు వెళ్లే బదులు ప్రభుత్వ కళాశాలలో చదివిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. బాలికల కళాశాల నుండి గుండోజు శ్రీజ జిల్లాలో మొదటి స్థానం సాధించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులను వినియోగించుకొని విద్యార్థులు తమ సామర్థ్యాలకు మెరుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, సబిత, మౌనిక, సురేష్ , దీపారాణి సిబ్బంది అనసూయ, ప్రభాకర్,పేరెంట్స్ శ్రీధర్, డేవిడ్, శ్రీనివాస్ , లత తదితరులు పాల్గొన్నారు.

## కామరాజుపేట దళిత ప్రజలు అంత్యక్రియలు చేయాలంటే కాలువ దాటాల్సిందే



నేటిశుభోదయ-గోకవరం. : మండలంలోని కామరాజుపేట పంచాయతీ లోని దళితవాడ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణాతీతంగా ఉన్నాయి. దశాబ్దాలుగా దళితవాడ ప్రజలు స్మశాన వాకిటకు వెళ్లేందుకు సరైన రహదారి లేక సౌకర్యం లేక ఎదుర్కొంటున్న పెద్ద సమస్య. దళితవాడలో ఎవరైనా మృతి చెందితే అత్యక్రియలు నిర్వహించడం వారికి ఒక సవాలుగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు చేయాలంటే పెద్ద కాలువ దాటుకొని వెళ్లే పరిస్థితి. ఈ సమస్య దశాబ్దాలుగా ఉంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది నాయకులు వచ్చిన, ఈ సమస్య మాత్రం అలానే ఉంది. ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్లు, తాసిల్దారులు,ప్రజాప్రతినిధులుకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. దళిత వాడాలో ఎవరైనా మృతి చెందితే క్రియలు కి స్మశానానికి తీసుకుని వెళ్లాలంటే పెద్ద కాలువ దాటి వెళ్లాల్సి



రావడంతో దళితవాడ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ దళిత ప్రజలు కోరుతున్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

హైదరాబాద్ లో జనవరి 25న భారీ బహిరంగ సభ

ప్రతి గ్రామం నుంచి మహిళలు భారీగా తరలి రావాలి

ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత,

మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ



వైరా, నేటి శుభోదయ ::: ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని, 25 వ తేదీన హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు భారీగా తరలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో వైరా మండలం లింగన్నపాలెం, విప్పలమడక గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్పలమడకలో ఐద్వా సీనియర్ నాయకురాలు ముత్తమాల



సంపూర్ణ, లింగన్నపాలెంలో బాణాల వెంకట్రావమ్మ ఐద్వా జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు చెస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు భద్రత కరువైందని, మహిళలపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు అన్ని గ్రామాలనుంచి మహిళలు భారీగా తరలి వచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాణాల వరమ్మ, ద్రాంగల తిరుపతమ్మ, ద్రాంగల జయమ్మ, ఉంగరం వెంకట్రావమ్మ, కొరకొప్పు నాగెంద్ర, ముత్తమాల సంపూర్ణ, గరిడేపల్లి కావేరి గరిడేపల్లి నాగమణి, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల సరళ కుమారి, ముత్తమాల మేరమ్మ, ముత్తమాల రాణి, ముత్తమాల సరిత కుమారి, ముత్తమాల భూషమ్మ, కొంచెం రాణి, బూర్గు మరియరాణి, మార్కాపురం కళావతి తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది ఉత్సవ స్ఫూర్తిని కొనసాగిద్దాం

కలిసి వచ్చే పార్టీలతో మున్సిపల్ 'పొత్తు'

ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం




ఖమ్మం, నేటి శుభోదయ ::: సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు గొప్ప పోరాట స్ఫూర్తిని ఇచ్చాయని ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలకు -పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. దేశం ఆర్థికంగా ఒక సంక్లిష్ట స్థితిని -ఎదుర్కొంటుందని, దేశ సంపద కొందరి చేతుల్లో బంధీగా మారుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 18న జరిగిన బహిరంగ సభ పార్టీ శ్రేణుల్లో గొప్ప ఉత్తేజాన్ని నింపిందన్నారు. ఇదే సందర్భంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాల్లో చేసిన తీర్మానాల అమలుకు పూనుకోవాలని కోరారు. ముఖ్యంగా వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేందుకు క్షేత్ర స్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు హేమంతరావు తెలిపారు. త్వరలో జరగనున్న -మున్సిపాలిటీ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలతో కలిసి పనిచేస్తామన్నారు. మున్సిపాలిటీలలో తమ బలానికి అనుగుణంగా పోటీ చేస్తామన్నారు. -సిపిఐ పోటీకి సంబంధించి సమావేశాలు నిర్వహించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాకు సంబంధించి రాజకీయ పార్టీలు తమను సంప్రదిస్తున్నాయని స్థానిక పరిస్థితులు బలాబలాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని హేమంతరావు స్పష్టం చేశారు. ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పార్టీకి సంబంధించిన యంత్రాంగమంతా సమ్మె ప్రచారంలో పాల్గొనాలని ఆయన సూచించారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్పొరేట్ల కోసమే మోడీ పాలన సాగుతుంది తప్ప దేశ ప్రజల కోసం కాదని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి -సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన బహిరంగ సభ, ప్రదర్శన, తదనంతర కార్యక్రమాల జయప్రదానికి శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది.

## ఉచితంగా ఆయిల్ పామ్ మొక్కలు పంపిణి




### ఉద్యానవన శాఖ అధికారి రమేష్

అవనిగడ్డ, జనవరి 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆయిల్ పామ్ తోటల పెంపకానికి 100శాతం ఆయిల్ పామ్ మొక్కలను




పూర్తి ఉచింతంగా అంద చేస్తున్నామని ఉద్యానవన శాఖ అధికారి ఎన్. రమేష్ అన్నారు. పులిగడ్డ పంచాయతీలోసర్పంచ్ దాసరి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. హెక్టారుకు 5250 రూపాయలు 4 సం. అంతర పంటలకు 21000 రూపాయలు, తోట నిర్వహణ కోసం హెక్టరు కు 5250 లు 4 ఏళ్లకు 21000 లు చెల్లించాలన్నారు.

### మామిడీ పూత సమయంలో

ప్లానో ఫిక్స్ అనే మందు ను 10 లీటర్ల నిటి కి. 4 మిలీ లీటర్లు 15 రోజుల వ్యవదీ లో రేండు సార్లు పిచికరీ చేసు కుంటే పూత మరియు పిందే రాలకుండా ఉంటుందనీ తెలియ పరిచారు ఇమడ క్లోప్రెడ్ అనే మందు ను 10 లీటర్ నిటి కీ 5 ఎంఎల్ చొప్పున పిచ్చేకరే చేస్తే రసం పీల్చే పురుగు లను అరికట్ట వచ్చు అన్నారు. వ్యయ సాయ యంత్ర పరికరాలు .బ్యాటర్రీ మరియు తైవాన్ స్ప్రేయర్స్, రొటోవేటర్ .మరియు ఈతర వ్యవసాయా పనీ ముట్లను 50 శాతం సబ్సిడీ తో అందిస్తున్నామని తెలిపారు. డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్

### డ్రిప్ కావాల్సిన రైతు లకు

ఎస్సీ మరియు ఎస్ టి 100 శాతంతో సబ్సీడీ ఇతరులకు 90 శాతం, సబ్సీడీ 50శాతం రాయితీపై ఇచ్చే స్పింక్లర్లు కావాల్సిన రైతు లు గ్రామ ఉద్యాన మరియు వ్యవసాయ సిబ్బంది ని కలుసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు , వుండవల్లి ఆగ్రోస్ మేనేజర్ హరి కృష్ణ ,రైతులు పాల్గొన్నారు..

## వినుకొండలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు..




నేటి శుభోదయ 23 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కార్యాలయంలో శుక్రవారం భారీగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్



మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పిలుపు మేరకు నియోజవర్గంలోని యువత భారీగా శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 43 కేజీల భారీ కేకును టిడిపి నాయకులు కట్ చేసి యువ నేత లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విప్ జీవి సూచన మేరకు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. వినుకొండ మండలం విఠం రాజు పల్లి గ్రామంలో బధిరుల పాఠశాల నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లెజెండరీ రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ కెరటం నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. యువ గళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు. యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సర్వజ్ఞ'లో వైభవంగా వసంత పంచమి వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. విద్యకు అధిదేవత అయిన చదువుల తల్లి సరస్వతీ దేవిని కొలుస్తూ పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ పూజా కార్యక్రమం చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ వసంత పంచమి విశిష్టతను వివరిస్తూ, "వసంత కాలం ప్రకృతిలో కొత్త వెలుగులను నింపినట్టే, విద్యార్థుల జీవితాల్లో జ్ఞానమనే వెలుగు నిండాలి. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి" అని పేర్కొన్నారు. డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ సరస్వతీ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని ఆమె చిన్నారులను దీవించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం -- జ్ఞాన ప్రదాయినిని కొలిచిన విద్యార్థులు అని కొనియాడారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల పరిసరాలన్నీ విద్యార్థుల ప్రార్థనలతో, మంగళ హారతులతో ఆధ్యాత్మిక శోభను సంత రించుకున్నాయి. చివరగా విద్యార్థులకు ప్రసాద వితరణ జరిగింది.

## విస్సన్నపేటలో ఐటి-విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు





విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ యువగళం రథ సారధి ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కూటమి నాయకులు భారీ కేక్ కట్ చేసి సంభారాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రముఖ వక్తలు లోకేష్ యొక్క శక్తి సామర్థ్యాలా గురించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయటంలో ప్రధమ భూమికగా ప్రధాన పాత్ర పోషించారని ప్రశంశలతో ముంచెత్తారు ఈ కార్యక్రమం లో దాబా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకుల రాధాకృష్ణ,కుక్కడపు నాగేశ్వరావు, కౌలూరి రాజా, బధరినాథ్, ఆకుల సత్యనారాయణ, లలితా రామకృష్ణ, కోలేటిరంగారావు, మేడారాజశేఖర్,పులపాక శ్రీనివాసరావు, యాసీన్, నందమూరి వెంకటేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు, మౌలిక,హసీనా తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్టెమ్ స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ లో వసంత పంచమి వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల స్టెమ్?స్పార్క్ రెజొనెన్స్ స్కూల్?లోవాగ్దేవత చదువులతల్లి జన్మించిన రోజు మాఘ శుద్ధ పంచమి అయిన వసంత పంచమి పర్వదినాన్ని భక్తశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది . వసంతపంచమి సందర్భంగా స్టెమ్?స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ యందు ప్రముఖ విద్యావేత్త, డైరెక్టర్ కొండా శ్రీధర్?రావు చేతుల మీదుగా సరస్వతి అమ్మవారు సన్నిధిలో అక్షర జ్ఞానానికి బీజాలు వేస్తూ అక్షరభ్యాసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల వేదాలకు, జ్ఞానానికి అధిదేవతయైన సరస్వతిదేవిని పూజించి, అమ్మ వారి దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞానరాశులు అవుతారని వాక్సుద్ధి, మంచి ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞస్ఫురణ శక్తులు కలుగుతాయని చెప్తూ విద్యార్థులందరికి చదువులతల్లి దీవెనలు ఉండాలంటూ అక్షర ఆశీస్సులను అందిస్తూ ప్రతి సంవత్సరం మాఘశుద్ధ పంచమినాడు సరస్వతిదేవిని పూజించడం మన సాంప్రదాయాన్ని తెలుపుతూ వసంతపంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో వసంత పంచమి వేడుక




యాడికి జనవరి 23 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో గల స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో వసంత పంచమి వేడుక ను శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. వసంత పంచమి విశిష్టతను విద్యార్థుల కు తెలియజేశారు .చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగ, ఇలాహి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరీ, కుమారి, క్రిష్ణవేణి, రాణి,అమరావతి, అరుణ,రూప, అంజు, ఇమాంబీ,శశినేత్ర, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

ప్రతిరోజు విద్యార్థులను కళాశాలకు పంపించే విధంగా కృషి చేయండి.

ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం సూచన.




ఏన్కూర్, నేటి శుభోదయ::: ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల




మార్కుల వివరాలు ,హాజరు వివరాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సింహాచలం మాట్లాడుతూ..... తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ప్రతిరోజు మీ పిల్లలను కళాశాలకు పంపించే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులను కోరారు. కళాశాలలో ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని వారి సేవలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు అత్యున్నతమైన విద్యా సౌకర్యాలు కల్పించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మనమందరం కలిసి చేస్తే విద్యార్థుల భవిష్యత్తుతో ఎంతో మెరుగుపడుతుందని ఆయన అన్నారు. వచ్చే నెలలో జరగబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సమాయత్తం చేయడంలో తల్లిదండ్రుల పాత్రను వివరించారు. . ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్ ,బాబు లాల్, రామారావు, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, నరసింహారావు ,రమాదేవి, కిషోర్ బాబు ,రాజన్న, సాంబశివరావు, నవీన్ కుమార్ ,కవిత ,లావణ్య సుహాసిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్, ఈసిటీ, ఓఆర?ర్ తో మారుతున్న ముఖచిత్రం

ప్రజలకు మౌలిక వసతులు అన్నీ కల్పిస్తాం: కిచ్చెన్న

క్షేత్రస్థాయిలో పథకాలపై కాంగ్రెస్ నేతలు ప్రచారం చేయాలి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 23:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ, మంకాల్ డివిజన్ నాయకులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భేటీ అయ్యారు. ఫ్యూచర్ సిటీ, ఈసిటీ రాకతో శరవేగంగా తుక్కుగూడ, మంకాల్ డివిజన్లు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఓఆర?ర్ అందుబాటులో ఉండటం వల్ల విల్లాలు, నివాస సముదాయాలు విపరీతంగా పెరిగాయని... అందుకు తగ్గట్లు మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక నాయకులు కృషి చేయాలని కెఎల?ర్ సూచించారు.

### ఎన్నికలకు సిద్ధం కావాలి: లక్ష్మారెడ్డి

డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఏమొచ్చినా... నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉండాలని కిచ్చెన్నగారు తెలిపారు. జిహెచ?ంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకత్వం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని లక్ష్మారెడ్డి తెలిపారు.విపక్షాల రాద్ధాంతం తిప్పికొట్టండి- సోషల్ మీడియా వారియర్స్ కు కేఎల?ర్ సూచన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... బీజేపీ/ బిఆర?స్ ఒక్కటై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలు, ఎన్నికల ఎత్తుగడలను చిత్తు చేయాలని సోషల్ మీడియా వారియర్స్ కు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాకష్టాలు తీర్చండి!..



రేఖపల్లి గ్రామాన్ని సర్వే చేయండి!.

మూడునెలలు ఊరుచుట్టూ నీరే!..

బ్రతుకు భారంగా ఉంది!..

పస్తులతో జీవనం చేస్తున్నాం!..

రోగాలతో కష్టాలు పడుతున్నాం!..

ప్రజాధర్బార్ లో వినతిపత్రం!..

వి.ఆర్.పురం,జనవరి23(నేటి శుభోదయ ప్రతినిధి)రేఖపల్లి గ్రామాన్నిపోలవరం ముంపు జాబితాలో చేర్చిసర్వే నిర్వహించాలని,ప్రతీ ఏడాది అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, సమస్యనురంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి,దృష్టికి తీసుకురావడం,వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భూములు నీటిలో,పనులులేఖ పస్తులు,వరదలు చుట్టుముట్టి అనేక సమస్యలు,తీవ్రమైన జ్వరాలు, ఆర్థిక ఇబ్బందులు,మూడు నెలలపాటుఎంత చెప్పినా!తీరని కష్టాలు,పట్టించుకోని అధికారులు,చెప్పి,చెప్పి,విసికి పోయిన రేఖపల్లి వాసులు,బతుకు భారంగాఉన్నా,వినేనాధుడులేఖ,అష్టకష్టాలు పడుతున్న మమ్ము ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు,యువకులు, తదితరులు పాల్గొనడంజరిగినదన్నారు. ఈసమస్యను ప్రభుత్వందృష్టికి తీసుకువెళ్లి న్యాయంచేస్తానని హామీ ఇచ్చారని వివరించారు.

## కోటికుంకుమార్చన పూజలో పాల్గొన్న మంథని మహిళలు



మంథని, జనవరి-23, నేటిశుభోదయ : నిర్మల్ పట్టణంలోని రాజ్యశ్యామల దేవి ఆలయంలో శుక్రవారం గుప్త నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన కోటి కుంకుమ పూజలో మంథని నుండి అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, బిరుదు జ్యోతి, బాసాని సమత, మిట్ట స్రవంతి, పుప్పాల మల్లీశ్వరి, కొట్టే పద్మ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ సమ్మక్క సారక్క ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 48 డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ ప్రాంతంలో నిర్మితమై ఉన్న సమ్మక్క సారక్క ఆలయంలో ఇటీవల మున్నేరు వరద ప్రవాహంతో కొట్టుకపోయినా ప్రహరీ గోడ నిర్మాణానికి బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 28, 29న జరగనున్న సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు అందించి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కలిగించే దిశగా ఆలయ కమిటీ వారు ఆలయంలో ఉన్న మరమ్మత్తులను పూర్తి చేసే దిశగా మున్నేరు ప్రవాహానికి కొట్టుకుపోయిన ప్రహరీ గోడ నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని తోట రామారావు ని అడిగిన వెను వెంటనే వారు స్పందించి ఈ ఆర్థిక సహాయం చేయటం జరిగిందని సమ్మక్క సారక్క ఆలయ కమిటీ సభ్యులు కీర్తిశేషులు చిన్నం ఉప్పలమ్మ కుమారుడు చిన్నం బాలరాజు, అనిత, చిన్నం శ్రీను, మంజుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు వెంకట్, తోట రమేష్, చేతి కృష్ణ,కిషన్ నాయక్, బాబా, రవీందర్, మహేష్, మధు లింగారెడ్డి, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో సర్పంచ్ లు సుపరిపాలన అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



మంథని /పెద్దపల్లి, జనవరి-23, నేటిశుభోదయ : గ్రామాలలో సర్పంచ్ లు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... నూతన సర్పంచ్ లు 5 రోజుల పాటు అందించిన శిక్షణలోని అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో సుపరిపాలన అందించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ.... భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం మాత్రమే సర్పంచ్ కర్తవ్యం కాదని, గ్రామ పరిపాలన సరిగ్గా ఉండేలా సర్పంచ్ నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు సరిగ్గా వెలిగేలా చూడటం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉంటే 20 నుంచి 30 సంవత్సరాల పాటు సర్పంచ్ పదవిలో మనం కొనసాగుతామని ఎమ్మెల్యే తెలిపారు. చివరి ప్రాంతాలకు మిషన్ భగీరథ క్రింద త్రాగు నీరు సరిగ్గా అందని పక్షంలో అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం నుంచి కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరి సహకారం ఉంటుందని అన్నారు. సర్పంచ్ ఎటువంటి ఒత్తిడులకు గురి కావద్దని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం మనకు ఉన్న హక్కులు బాధ్యతలు గురించి తెలుసుకొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది: ఎమ్మెల్యే



నేటి శుభోదయ 23 జనవరి పలనాడు జిల్లా కారంపూడి: పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తూఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు.శుక్రవారం కారంపూడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన పలు రకాల ఉత్పత్తులను పాడి రైతులకు అందించే పోషకాలను మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతుల కోసం ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఇంకా రైతుల కోసం సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం ఇంకా పనిముట్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణం మీదికి తెచ్చుకోకండి.. క్షేమంగా ఇంటికి చేరండి

### యాదగిరిగుట్టలో ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన సదస్స




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 23 (నేటి శుభోదయ)రోడ్డు నిబంధనల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అది నిండు ప్రాణాలనే బలి తీసుకుంటుందని ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దకుందుకూరులోని ప్రీమియర్ ఎక్స్?ప్లోజివ్ కంపెనీలో 'అరైవ్ అండ్ అలైవ్' (ూతీతీఱఙవ ు ూశ్రీఱఙవ) అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం మరియు హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణాలని గణాంకాలతో వివరించారు. క్షణ కాలపు అజాగ్రత్త ఒక కుటుంబంలో తీరని శోకాన్ని నింపుతుందని, వాహనదారులు సంయమనంతో ప్రయాణించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ సీఐ కృష్ణ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు అనేవి కేవలం పోలీసులు వేసే జరిమానాల కోసం కాదని, అవి ప్రతి పౌరుడి భద్రత కోసమని గుర్తుచేశారు. కంపెనీ కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, ఆర్.ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది హనుమంతు, నరేష్ మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం స్థానికుల్లో మంచి స్పందన లభించింది.

## చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల సాధనకు జాతీయ స్థాయిలో మరో ఉద్యమం

### సామాజిక న్యాయం కోసం బీసీల ఆత్మగౌరవ పోరాటానికి దేశవ్యాప్త పిలుపు
### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి



నేటి శుభోదయ: హైదరాబాద్, జనవరి 23: పార్లమెంటులో ఓబీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించుకునే వరకు దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఓబీసీ సెమినార్?ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ అడిషనల్ కలెక్టర్ రాజేశం, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సీపీఐ అధ్యక్షుడు వెంకటస్వామి, జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, వెంకటరమణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ ఉద్యమ నేతలు, మేధావులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ అభ్యున్నతి, చట్టసభల్లో రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ వైఖరి వంటి కీలక అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్రంలో వెంటనే ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అది ఓబీసీల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో బీసీ ఆత్మగౌరవ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా రగిలిస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా బీసీలు తమ హక్కులు సాధించుకుంటారని హెచ్చరించారు. బీసీ వర్గాల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యం దేశవ్యాప్తంగా మరో విప్లవానికి నాంది పలుకుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి, చట్టసభల్లో న్యాయమైన రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చి షెడ్యూల్--9లో చేర్చకపోతే, అన్ని రాష్ట్రాల్లోని బీసీ మద్దతుదారులను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురయ్యారని, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు ఇప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం రాజకీయ కుట్రేనని విమర్శించారు. బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనేక పార్టీలు గతంలో చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేస్తూ, ఇప్పటి పాలకులు కూడా ఆ పాఠాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సామాజిక న్యాయం సాధించే వరకు, చట్టసభల్లో ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కే వరకు ఈ పోరాటం ఆగదని, బీసీల ఆత్మగౌరవ ఉద్యమం రానున్న రోజుల్లో దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందని దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు.



## విజన్ లో ఘనంగా నేతాజీ జయంతి మరియు వసంత పంచమి వేడుకలు..




యాడికి జనవరి 23 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో గల విజన్ విద్యాసంస్థల నందు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుడు "నేతాజీ " సుభాష్ చంద్రబోస్ జన్మదిన మరియు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది."మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తాను" అనే నినాదంతో యుద్ధ ఖైదీలను మరియు తోట కూలీలను ఉత్తేజపరచి "భారత జాతీయ సైన్యం" మరియు "ఇండియన్ ఫార్వార్డ్ బ్లాక్ "ను స్థాపించి ఆంగ్లేయులను దీటుగా ఎదుర్కొన్న గొప్ప ధైర్యశాలి అని విద్యార్థులకు తెలియజేశారు. గాంధీజీ సిద్ధాంతాలతో విభేదించినా, జర్మనీ (హిట్లర్) మరియు జపాన్ వంటి దేశాలను భారత దేశ స్వాతంత్ర్య సాధనకు మద్దతు కూడబలికి దౌత్య సంబంధాలు మెరుగు పడడానికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విజన్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..




## నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించిన మండల టిడిపి నాయకులు



యాడికి జనవరి 23 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత విద్యలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని ,గవర్నమెంట్ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యాన్ని ప్రవేశపెట్టారని తెలియజేశారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐటీ శాఖ మంత్రి అయిన తర్వాత మన రాష్ట్రానికి విదేశాల నుంచి అనేక కంపెనీలను తీసుకురావడం ద్వారా మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నాయకుడు యువ కెరటం నారా లోకేష్ కు 43వ జన్మదిన వేడుకలు పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు, మాదాల అనిల్ కుమార్,వెలిగండ్ల ఆదినారాయణ,రూపునేని రాజశేఖర్, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహ చౌదరి, విశ్వం, తాంద్ర విక్రమ్, రామచంద్ర, సుభాన్,చందు, లక్ష్మణ్ తదితర మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...



## ఇక భూ సమస్యలు పరిష్కారం,సర్వేయర్ల నియామకం

### మండలానికి నూతనంగా గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్ల నియామకం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలానికి నూతనంగా గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్లుగా శంకర్,జీవన్, రామకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, శ్రీను, అంజయ్య, ప్రదీప్, కళ్యాణ్ చక్రవర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు తలకొండపల్లి తాసిల్దార్ రమేష్ కు జాయినింగ్ రిపోర్టును అధికారికంగా సమర్పించారు.తెలంగాణ ప్రభుత్వం భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా,సులభతరంగా మార్చేందుకు భూభారతి పోర్టల్ ద్వారా భూముల కొలతలు నిర్వహించే విధంగా ప్రతిష్టాత్మకంగా గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్లను నియమించింది. దీని ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, భూ తగాదాలు తలెత్తకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రభుత్వం నిర్ణయించిన సర్వే ఫీజు వివరాలు ఈ విధంగా ఉన్నాయి:0 నుంచి 2 ఎకరాల వరకు -- రూ.1,000రూపాయలు 2 నుంచి 5 ఎకరాల వరకు -- రూ. 2,000రూపాయలు 5 నుంచి 10 ఎకరాల వరకు -- రూ. 5,000రూపాయలు 10 ఎకరాలకు మించిన భూమికి -- ఎకరాకు రూ. 500 చొప్పున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూ కొలతలు,హద్దుల నిర్ధారణ, భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ రమేష్ సూచించారు.

## గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

### ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



గజ్వేల్ నియోజకవర్గం 23 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి, డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డికి అందజేసి వారిని ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి.అలాగే గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కొండపాక ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ విజయమోహన్ వైస్ చైర్మన్ ప్రభాకర్, రవీందర్ రెడ్డి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేసిన అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని తెలిపారు.



## విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత గుండె వైద్య శిబిరం



ఖమ్మం, నేటి శుభోదయ ::: గుండె సంబంధిత జబ్బులను నిర్లక్ష్యం చేయరాదని, సత్వర చికిత్స చేయించుకుంటే మరణాలను జయించవచ్చని, ఇటీవల విశ్రాంత ఎస్సై జయకర్ బాబు గుండెపోటుతో మరణించిన సంఘటన ఇందుకు ఉదాహరణ అని గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ అన్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో స్తంభాద్రి ఆసుపత్రిలో శుక్రవారం గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకట నారాయణలు మాట్లాడుతూ గుండె సంబంధిత ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడంవల్ల ఇప్పటివరకు ముగ్గురు విశ్రాంత పోలీసు అధికారులకు బైపాస్ సర్జరీ చేయించడం జరిగిందని వారు ఆకస్మిక మృత్యువు నుంచి బయటపడినారని అందుకు సహకరించిన డాక్టర్ పేర్ల హర్ష తేజకు కృతజ్ఞతలు తెలిపి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పి ఎస్ వి ప్రతాపరెడ్డి, టి.చక్రధర్ రావు, అప్పారావు బాబురావు, దామోదర్ రావు, సైదయ్య, సోలమన్ రాజు పాల్గొన్నారు.



## కొత్తపేట్ జెడ్పీహెచ్ఎస్ లో ఉత్సాహంగా మాక్ పార్లమెంట్




కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం కొత్తపేట్?లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, స్ఫూర్తిదాయకంగా సాగింది. విద్యార్థుల్లో దేశ పాలన వ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ కీలక పాత్రలను ఎంతో నైపుణ్యంతో పోషించి అందరి ప్రశంసలు అందుకున్నారు. స్పీకర్ పాత్రలో కుమారి రాధిక, ప్రధానమంత్రి పాత్రలో సానీయ, హోం మంత్రిగా అల్పన, వ్యవసాయ శాఖ మంత్రిగా శ్రీ చరణ్, విద్యా శాఖ మంత్రిగా సౌభాగ్య తమ పాత్రలను సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే ప్రతిపక్ష నాయకులు, ఇతర మంత్రులు కూడా చురుకుగా పాల్గొన్నారు.మాక్ పార్లమెంట్ సెషన్?లో విద్యా విధానం, పర్యావరణ పరిరక్షణ వంటి సమకాలీన సమస్యలపై విద్యార్థులు విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : బి వెంకట్ రెడ్డి

### అక్షరాభ్యాసంతో చిన్నారులకు విద్యాభ్యాసానికి శ్రీకారం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించగా, చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాలను నేర్చుకున్నారు. అనంతరం జ్ఞానదాయిని సరస్వతి దేవి పూజను వైభవంగా నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాఠశాల ఆవరణను పసుపు రంగు అలంకరణలతో, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యే మానవుని జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వసంత పంచమి పర్వదినం విద్యార్థుల్లో జ్ఞానాభిలాషను, సృజనాత్మకతను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు

### - మాజీ జడ్పీటీసీ రామచంద్రం

### గణేష్ పల్లి చౌరస్తాలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం 23 జనవరి 2026 : నేటి శుభోదయ: నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు అని మాజీ జడ్పీటీసీ రామచంద్రం అన్నారు, శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మర్కుక్ మండలం గణేష్?పల్లి చౌరస్తాలో సర్పంచ్ రామరాజు, ఉప సర్పంచ్ నర్సింలు



ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం,సర్పంచ్ రామరాజు, మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహానాయకుడని, ఆయన ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశభక్తి,త్యాగం, క్రమశిక్షణ విలువలను యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు,కనకయ్య, ఎర్రవల్లి సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి, అంగడి కిష్టాపూర్ సర్పంచ్ కొండల్ రెడ్డి నరసన్నపేట సర్పంచ్ ,బాలనర్సయ్య,ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, చెబర్తి ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మంజుల శ్రీరామ్, టీచర్ రామకృష్ణారెడ్డి, నాయకులు తుమ్మ కృష్ణ, బొగ్గుల రామచంద్రం, మల్లేశం, గుడాల శేఖర్, సుధాకర్, పోయిల ఆంజనేయులు, బాలకృష్ణ, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడు లేని నిరుపేదలకు ఇందిరా మా ఇల్లు మంజూరు చేయండి




రాజేంద్రనగర్,జనవరి 23(నేటి శుభోదయ):గూడు లేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి తెలిపారు.శుక్రవారం హైదర్ షాకోట్ డివిజన్ 123 పరిధిలోని పిరంచెరువు,హైదర్ షాకోట్,గంధం గూడ,బైరాగిగూడ గ్రామాలలో నివసిస్తున్న ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని.వాటితో పాటు బైరాగి గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా భవనానికి స్థలం కేటాయించాలని గండిపేట్ మండల్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ కుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్,సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ లు వినతిపత్రాన్ని అందజేశారు.వీటితోపాటు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గంధం గూడ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన(జెఎన్ యుఆర?ర్ ఎం)ఇండ్లను పునః నిర్మించడానికి కార్యాచరణ చేస్తున్నామని వెల్లడించారు.నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు అందజేసిన ఇందిరమ్మ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరాయన్నారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర?స్ పార్టీ ఆ ఇండ్లకు మరమ్మత్తులు చేయకపోవడం వలన నేడు అవి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి.10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రాంతంలోనే అందులో నివసిస్తున్న వారికి ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

## యూరాలజీ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్



మంథని / పెద్దపల్లి, జనవరి-23, నేటిశుభోదయ : పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ల సహాయ సహకారాలతో యూరాలజీ వైద్య సేవలు ప్రారంభించమని రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 సంవత్సరాల మహిళకు ఎడమవైపు మూత్రనాళం లో రాయి అడ్డుపడడం వలన ఎడమవైపు మూత్రపిండం వాపు, చీము వచ్చినది సదరు రోగి ఒక సామాజిక కార్యకర్త ద్వారా పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ను సంప్రదించడం జరిగింది. రోగి చికిత్సకు అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్షలు నిర్వహించి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విష్ణు చంద్రిక, యూరాలజిస్ట్ డాక్టర్ నిశాంత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మూత్రపిండంలో ఏర్పడిన చీము వాపు ఇన్ఫెక్షన్ తగ్గడానికి అత్యవసర పరిస్థితుల్లో రోగికి డి జె స్టెంటింగ్ ఆపరేషన్ చేయడం జరిగింది. ఇప్పటినుండి యూరాలజీ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. మూత్రపిండ సంబంధిత వ్యాధుల కోసం జిల్లా ఆసుపత్రిని సంప్రదించగలరని ఇలాగే ఎస్ ఎన్ సి యు నవజాత శిశువు కేంద్రం వైద్య సేవలు, లాప్రోస్కోపిక్ వైద్య సేవలు, 2 డి ఎకో సేవలు, దంతాలకు సంబందించిన రూట్ కెనాల్ వైద్య సేవలు, యూరాలజీ కిడ్నీ సంబంధిత వైద్య సేవలు జిల్లా ఆస్పత్రి, పెద్దపల్లి లో నిర్వహిస్తున్నాశీ. ఈ సమస్యలతో బాధపడుతున్న రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు వినియోగించుకోగలరు. పైన పేర్కొన్న వైద్యసేవల కొరకు ఏమైనా ఇబ్బందులు ఎదురైనచో ఆసుపత్రి సూపరింటెండెంట్ ను సంప్రదించగలరని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం విస్మరిస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదు

### టిడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలో మామిడి సోమయ్య హెచ్చరిక



సూర్యాపేట, ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టులను గుర్తించకుండా వారి సమస్యలను విస్మరిస్తే ఏ ప్రభుత్వం అయినా పతన దశకు చేరుకోవడం ఖాయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య హెచ్చరించారు. సూర్యాపేట పట్టణంలోని భాస్కర్ ఇన్ ప్యాలెస్?లో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



పాల్వాయి జానయ్య అధ్యక్షతన సాగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల జీవితం ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఖమ్మం లో జర్నలిస్టులకు క్యాబినెట్ ఆమోదంతో 23.03 ఎకరాల స్థలాన్ని జారీ చేశారు కానీ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ స్థలాన్ని జర్నలిస్టులకు కేటాయించకుండా కోర్టు తీర్పులు కారణం చూపెడుతూ కాలయాపన చేస్తుంది. వెంటనే ప్రభుత్వం ఆ భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో--కన్వీనర్లు బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావు, జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పాల్గొన్నారు. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజం భారత రాజ్యాంగానికి నాలుగో స్తంభమని పేర్కొనగా, పులిపలుపుల ఆనందం జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సదుపాయం తప్పనిసరి కావాలని, 60 ఏళ్లు దాటిన జర్నలిస్టుల సంక్షేమానికి దేశవ్యాప్తంగా కొత్త సంఘం ఏర్పడిన విషయాన్ని వెల్లడించారు. నూతనంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాల్వాయి జానయ్య మాట్లాడుతూ, గత 16 ఏళ్లుగా జర్నలిజంలో కొనసాగుతున్న తాను జర్నలిస్టుల




సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘంగా టిడబ్ల్యూజేఎఫ్?ను చూస్తున్నానని తెలిపారు. ప్రతి జర్నలిస్టు సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీకి ఎన్నికైన నాయకులకు ఇన్సూరెన్స్ పత్రాలను మామిడి సోమయ్య చేతుల మీదుగా అందజేశారు. టిడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య, జిల్లా కార్యదర్శిగా ముశం హరిప్రసాద్, కోశాధికారిగా తాందారపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడిగా లింగాల సాయి గౌడ్, కార్యదర్శిగా నందిపాటి సైదులు ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా వంగాల వెంకన్న, ఒగ్గు సోమన్న, గుడపూరి ప్రభాకర్ ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా నజీర్ ఖాన్, కొంగల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శ్రీరాములు కృష్ణ, ఓరుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బొల్లికొండ సతీష్, మీసాల నాగయ్య, పెంటగాని సతీష్?లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హాజరైన జర్నలిస్టులందరూ నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

### ఏఐసీసీ సెక్రటరీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) సచిన్ సవాంత్ జీ

### సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

### గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం, 23 జనవరి 2026 : నేటి శుభోదయ: కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ పేరును తొలగించిన విషయాలపై ఉద్యమ కార్యాచరణ లో భాగంగా శుక్రవారం రోజు గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఏఐసీసీ సెక్రటరీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సచిన్ సవాంత్ జీ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ఉపాధి హామీ కార్మికులతో విధానసభ స్థాయి ఏర్పాటు



చేశారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావేదిక విధానాలను అవలంబిస్తుందని విషయాల పైన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చాలనే దుర్బుద్ధితో, వీబీ జీ రామ్ జీ అనే పేరుతో మార్పుతో పాటు, కేంద్రం ఇచ్చే నిధులను పూర్తిగా తొలగించి కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీల, కార్మికుల హక్కులను, వ్యవసాయానికి అనుబంధంగా ఉండే పనులను తొలగించడంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఒక కుటిల ప్రయత్నం జరుగుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో గిరిజనులు, కార్మికుల ఉపాధి లేక విదేశాలకు వలస వెళుతున్న సందర్భంలో యూపీఏ ప్రభుత్వం దేశంలో ఉన్న అనేక మందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతోటే కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ గ్రామంలోని ఉపాధి కార్మికులతో వ్యవసాయల రైతులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, దాచారం గ్రామ సర్పంచ్ చేతిరెడ్డి చెన్నారెడ్డి, గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, దాచారం గ్రామ ఉపసర్పంచ్ ఊర్మిళ యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షుడు, వర్గల్ మండల అధ్యక్షుడు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాలయంలో ఘనంగా ఓటర్లు దినోత్సవం



కేశంపేట నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలను విద్యార్థుల్లో పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశ పౌరులుగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచుతూ, దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. స్వేచ్ఛాయుత,



నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాముఖ్యతను గుర్తించి, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి అమూల్యమైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని తెలిపారు.యువతలో ఓటు హక్కుపై అవగాహన పెరిగితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు విలువ, ఎన్నికల విధానం, ప్రజాస్వామ్యంలో పాల్గొనాల్సిన అవసరంపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిజ్ఞలో భాగస్వాములయ్యారు.

## బి సి సామాజికవర్గ సన్మాన కార్యక్రమం



నేటి శుభోదయ వికారాబాద్ 23 జనవరి : వికారాబాద్ పట్టణంలో బీసీ సర్పంచ్?లకు నిర్వహించనున్న భారీ సన్మాన సభకు సర్వం సిద్ధమైంది. పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ వేదికగా శనివారం (24 తేదీ) నూతనంగా ఎన్నికైన బీసీ సామాజికవర్గ సర్పంచ్?లను ఘనంగా అభినందిస్తూ ఈ కార్యక్రమం జరగనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచ్?ల కృషిని గుర్తించి వారికి గౌరవం అందించడమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ స్థాయి బీసీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మల్కాజ్?గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ స్పీకర్ మధుసూదనా చారి పాల్గొని ప్రసంగించనున్నారు. అదేవిధంగా బీసీ ఉద్యమ నాయకులు బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, స్వామి గౌడ్ తదితర ప్రముఖులు ఈ సభకు హాజరై బీసీల రాజకీయ ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలు వెల్లడించనున్నారు. ఈ సమావేశంలో బీసీ సర్పంచ్?లను సన్మానించడమే కాకుండా, స్థానిక సంస్థలలో బీసీల పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరగనుంది. గ్రామస్థాయి నుంచి రాజకీయంగా బీసీల ప్రాతినిధ్యం ఎలా పెరగాలి, పాలనలో వారి భాగస్వామ్యం ఎలా ఉండాలి అనే అంశాలపై నేతలు మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ సన్మాన సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు బీసీ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

## బాపట్ల నియోజకవర్గ సమీక్ష సమావేశం కోన ఛాంబర్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు, బాపట్ల జిల్లాల టాస్కోర్స్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి




బాపట్ల నేటి శుభోదయ జనవరి 23 : బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు కర్నాటి ప్రసాద్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజెర్ల నారాయణ రెడ్డి బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య బాపట్ల జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు యల్లావుల షోహిత్ బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండల కన్వీనర్లు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి , యల్లావుల ఏడుకొండలయాదవ్ , ఉయ్యూరు లీలా శ్రీనివాస రెడ్డి , బాపట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు , బాపట్ల జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య , బాపట్ల జిల్లా బూత్ కమిటీ ఉపాధ్యక్షుడు ఇనగలూరి మాల్యాద్రి , శ్రీధర్ రెడ్డి వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 23 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల అంబేద్కర్ సర్కిల్ మరియు చీరాల రోడ్డు లో కంకటపాలెం అడ్డరోడ్డు నుండి కమ్మ కళ్యాణమండపం వరకు భారీగా ర్యాలి నిర్వహించారు ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరై బాపట్ల కమ్మ కల్యాణ మండపం వద్ద కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ నారా లోకేష్ వేడుకలు రాష్ట్ర మొత్తం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు తండ్రికి తగ్గ తనయుడుగా మరెన్నో శిఖరాలను అందిపుచ్చుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు.

## బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గోగినేని రామాంజనేయులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 23 : జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పీ బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా గోగినేని రామాంజనేయులు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. గతంలో బాపట్ల డీఎస్పీగా విధులు నిర్వహించిన గోగినేని రామాంజనేయులు ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ క్రమంలో ఆయనను బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా నియమిస్తూ గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పశు ఆరోగ్యం పై పాడి రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి వేణుగోపాల్ తెలిపారు.





బాపట్ల నేటి శుభోదయ జనవరి 23: మండలంలోని ఈతేరు గ్రామంలో శుక్రవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి రైతులందరూ పశు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పశువులు వ్యాధిబారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి డాక్టర్ రేచల్ దివ్య గేదెలకు గర్భ కోస మరియు సాధారణ వ్యాధులకు చికిత్స అందించారు , దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ మరియు గొర్రెలు బొబ్బరోగం బారిన పడకుండా టీకాలు వేశారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ దమ్ము మార్తమ్మ, బాపట్ల రూరల్ టిడిపి అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, బాపట్ల మండలం టిడిపి మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణ కుమారి, టిడిపి సీనియర్ నాయకులు మన్నెం సాంబశివరావు మరియు పశు వైద్య సిబ్బంది కె ఎస్ ఆర్ కె ప్రసాద్, పి వెంకటేశ్వరరావు, నాగరాజు, వెన్నెల, నరేంద్ర మరియు చరిత , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి




బాపట్ల నేటి శుభోదయ జనవరి 23: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రవాణా శాఖ బాపట్ల జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హాజరయ్యారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వద్ద నుండి ఏర్పాటు చేసిన ర్యాలీ ఎంపీ తన్నేటి కృష్ణ ప్రసాద్ జెండా ప్రారంభించారు.పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హరంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఎంపీ తన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపారాదని అన్నారు కారులో వెళ్ళేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహదారులు రూల్స్ పాటించాలి లా ను గౌరవించాలి అని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డి టీ ఓ పరంధామ రెడ్డి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, సిబ్బంది బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మరియు వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను పేద లంబాడీలకు కేటాయించాలి

### - లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి శేఖర్ నాయక్ డాడీ.



ఖమ్మం,జనవరి23(నేటి శుభోదయ):ఖమ్మం నగరంలో ఇళ్లు లేని నిరుపేద లంబాడీలకు ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను కేటాయించాలని డాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి డుంగ్రోతు శేఖర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ)ను కలిసి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న డాడీ లంబాడీలకు సొంత ఇండ్లు లేవు,కూలి పని,చిరు వ్యాపారం చేసుకొని బ్రతుకుతున్నారని తెలిపారు.ఉండడానికి ఇల్లు లేక నెలసరి కిరాయి (అద్దె) కట్టలేక దీనస్థితిలో జీవనం కొనసాగిస్తున్నార ని తెలియజేశారు.ఖమ్మం నగరంలో డబల్ బెడ్రూములలో ఖాళీగా ఉన్న వాటిని అలాట్మెంట్ చేయాలని కోరారు.ఆర్డిఓ సానుకూలంగా స్పందిస్తూ వీరందరి లిస్ట్ కూడా తయారు చేసి వారి మొబైల్ నెంబర్ తో పాటు లిస్ట్ ఇవ్వగలరని అతి త్వరలోనే పునఃపరిశీలన చేసి తగిన న్యాయం చేస్తానన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకుడు నాగరాజు,డి.ఎల్.హెచ్.ఎస్.ఎస్ నాయకులు దోనవాన్ వెంకట్రావు,దోనవాన్ శీను,దేవత్ విజయ్,డోంగ్రోత్ నాన్నకు,దేవత్,మోతి,డొంగ్రోత్,ఉమా,దోనవాన్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యను పరిష్కరించండి:పోరెడ్డి ధర్మారెడ్డి



రాజేంద్రనగర్,జనవరి 23(నేటి శుభోదయ):ఉప్పరపల్లి బాంబే కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను రాజేంద్రనగర్ బిఆర?స్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.శుక్రవారం బాంబే కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులతో తాగునీటి సమస్యపై చర్చించారు.గత రెండు మూడు సంవత్సరాల నుండి తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానికులు సూచించారు.వేసవికాలం సమీపిస్తుండడంతో సమస్య మరింత తీవ్రమవుతుందని అన్నారు.ఈ నేపథ్యంలోనే జలమండలి జిఎంను స్థానికులతో కలిసి సమస్యను పరిష్కరించాలని కోరామని ధర్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గురిబాబు,ఉదయ్ కిరణ్ రెడ్డి,యాదగిరి,అరవింద్,కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా, నేటి శుభోదయ ::: వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భూమి పూజ చేశారు. జూనియర్ కళాశాల లో 18 నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ భూమి పూజ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు గతంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో ఇదే కళాశాలలో చదువుకున్న స్థానికుడైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఒప్పించి అదనపు తరగతి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని శుక్రవారం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడిందని విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా పాలనలో విద్యాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని గతంలో లేనివిధంగా హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మేస్చార్జీలు కాస్మటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని గతంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో మాత్రమే పేరెంట్స్ కమిటీలు ఉండేవని సమావేశాలు జరిగేయమని అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వంలో జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఒక చక్కటి మార్గం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారు గతంలో అనేక ఇబ్బందులు పడ్డారని తాను కూడా కటిక నేలపై పడుకుని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని కార్పొరేట్ కళాశాలల స్థాయికి ధీటుగా వైరాలో 200 కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభం కాబోతుందని అది వైరాకే తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించారు. ఇదే కళాశాలలో చదువుకుని డాక్టర్ గా. సివిల్ ఇంజనీర్లుగా. సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్,మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి.పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు.విద్యా కమిటీ చైర్మన్ బుడిగి సునీత. పాలేటి నరసింహారావు ధర్నా రాజశేఖర్,పమ్మి అశోక్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా విద్యాశాఖ అధికారులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ఖమ్మం 53వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంత్రి వర్యులు, శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నేడు గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి అన్నారు. నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని, నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులు విశేష కృషితో అభివృద్ధి పనులను ప్రణాళికా ప్రకారంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం

### జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా

### ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ




ఖమ్మం, నేటి శుభోదయ ::: పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్థంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ సభను విజయవంతం చేయాలి:వై శ్రీధర్



రాజేంద్రనగర్,జనవరి23(నేటి శుభోదయ):ఈనెల 24న జరిగే ధర్మరక్షణ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పిలుపునిచ్చారు.శుక్రవారం జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ విజయవంతం చేయాలని కోరుతూ అడికే జనార్ధన్ అధ్యక్షతన మైలార్దేవ్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ..విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం అక్రమ చొరబాటుదారులకు నిలయంగా మారిందన్నారు.ఈ కారణంతో భవిష్యత్తులో తీవ్రమైన భద్రతా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.బంగ్లాదేశీయులు,రోహింగ్యాల అక్రమ వలసలతో జనాభా సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు.అంతేకాకుండా సామాజిక శాంతి,జాతీయ భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు.రక్షణ శాఖలో కీలకమైన డిఆర్డిఎల్,ఆర్ సిఐ వంటి కీలక సంస్థల చుట్టుపక్కల అక్రమంగా కాలనీలు విస్తరిస్తున్నాయని సూచించారు. భవిష్యత్తుకు ఇది చాలా ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు.ఈ క్రమంలోనే అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే ధర్మ రక్షణ సభ జరగనుందని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలన్నారు.ఈనెల 24న బాలాపూర్ లో జరిగే ధర్మ రక్షణ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ ఆందోళన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జోగి రవి,ధర్మ రక్షణ సభ మైలార్దేవపల్లి కన్వీనర్ బొమ్మరాజు,నరసింహ,వెంకటరమణ గుప్తా,సంతోష్ గౌడ్,మన్మోహన్ రెడ్డి,నర్సిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హరి హర క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 23 నేటి శుభోదయ: వసంతపంచమి సందర్భంగా భక్తులకు,ప్రజలకు సరస్వతి దేవి,శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.డిచ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ హరి హర క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధుల



నుంచి రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.ఆలయం పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.తరువాత జాక్రన్పల్లి మండలం పడ్కల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే,గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని,కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని,ఆలయ పవర్ ట్రాన్స్?ఫర్ సమస్య త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్ గెలుపుకు అభినందనలు తెలిపారు.వచ్చే జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.నారాయణపేట గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన శ్రీవారి కళ్యాణోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు భాస్కరరెడ్డి,మాజీ ఐసిడీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి,బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్,ధర్మారం సర్పంచ్ వాసు బాబు,పడ్కల్ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్,మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి,నారాయణపేట సర్పంచ్ ముత్యంరెడ్డి,డిచిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాధర్,జక్రానపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నరెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,శాఖ అధ్యక్షులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్లె బ్రదర్స్ చొరవతో ఆలయ రోడ్డు పనులు ప్రారంభించిన నూతన చైర్మెన్



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: పోమాల్ పల్లి--కొండారెడ్డిపల్లి గ్రామాల మధ్య గుట్టపై వెలసిన ప్రసిద్ధ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ అభివృద్ధి పనులు చేపట్టారు. పల్లె బ్రదర్స్ చొరవతో ఆలయ అభివృద్ధికి బాటలు పడ్డాయని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. భక్తుల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన పల్లె బ్రదర్స్ ప్రయత్నాలకు స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ఆలయ మార్గంలో 300 మీటర్ల సీసీ రోడ్డు పనులకు అనుమతి ఇచ్చారు. ఆయన సూచనల మేరకు భూమి పూజతో పనులు తక్షణమే ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి ప్రక్రియలో కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్ కీలక పాత్ర పోషించారని గ్రామస్తులు తెలిపారు. ఇటీవలే ఆలయ ఛైర్మెన్?గా ప్రమాణ స్వీకారం చేసిన కుమ్మరి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించడం విశేషం. ఈ సీసీ రోడ్డు పూర్తయితే బ్రహ్మోత్సవాల సమయంలోనే కాకుండా భవిష్యత్తులోనూ భక్తులకు శాశ్వత సౌకర్యం కలగనుందని పలువురు పేర్కొన్నారు.

## పరిపాలన అంశాలపై అధికారులు దృష్టి సారించాలి..

### పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ



మంథని / పెద్దపల్లి, జనవరి -23, నేటిశుభోదయ : పరిపాలన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిపాలన అంశాల పై అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ , తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....ప్రతి శాఖ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో ఉన్న ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల వద్ద అందుబాటులో ఉన్న ఇంట్రెస్ట్ ఫండ్స్ వివరాలను అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్ మెంట్ పెండింగ్ ప్రతిపాదనలు వారం రోజుల లోగా క్లియర్ చేయాలని అన్నారు. ప్రతి శాఖ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసే పెట్రోల్ బంక్ కు అగ్నిమాపక,ఇరిగేషన్, ఇతర శాఖలు అవసరమైన ఎన్.ఓ.సి జారీ చేయాలని అన్నారు. కోర్టు కేసులకు సంబంధించి ప్రతి శాఖ వివరాలను జనవరి 28 నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులను నిర్దిష్ట సమయం లోగా క్లియర్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయని పాత సామాన్లు, కంప్యూటర్లను టేబుల్స్ తొలగించాలని అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి సందేశాన్ని క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను షిఫ్ట్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ వెబ్సైట్లో ప్రతి శాఖకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: వసంత పంచమి వేడుకలను చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.? ఈ సందర్భంగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. వసంత పంచమి విశిష్టత గురించి పాఠశాల కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.? ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోర్ల రేణుక, రాధ, శ్రీనివాస్, పార్వతి, త్రివేణి, సుజాత, సుజిత, నాగదుర్గ, చందన, పుల్లారావు, చెరుకుపల్లి కిరణ్, ఝాన్సీ, శైలజ, ప్రశాంతి, శోభ, ఆదిలక్ష్మి, అమరపోయిన సురేష్, భిమల్ పాల్గొన్నారు.



# అస్సాగో కాలుష్యం పై జనవరి 31 లోపు

## ప్రభుత్వం స్పందించక పోతే మరోసారి "ఆమరణ నిరాహార దీక్ష" కు సిద్ధం

### - జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్

నేటిశుభోదయ-గోకవరం.: అస్సాగో కాలుష్యం పై ఈ నెల 31 లోగా ప్రభుత్వం స్పందించక పోతే మరోసారి ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధం అవుతానని కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇంచార్జి ఎం. శివ గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరం మండలం గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో నిర్మాణం చేసిన "అస్సాగో ఇథైల్ ఆల్కహాల్ కాలుష్యకారక పరిశ్రమ" వల్ల పరిసర గ్రామాల ప్రజలు వాయు కాలుష్యం, జల కాలుష్యం,శబ్ద కాలుష్యం మరియు బొగ్గు మండించడం వల్ల విడుదలయ్యే విపరీతమైన బూడిద వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం పట్ల నిరసన తెలియజేస్తూ 2024 సంవత్సరం అక్టోబర్ 22 వ తేదీ నుండి2024, అక్టోబర్ 27 వ తేదీ వరకు సామూహిక "ఆమరణ నిరవధిక నిరాహార దీక్ష"చెయ్యడం..గాంధేయ మార్గంలో శాంతియుత ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్,పాఠంశెట్టి సూర్య చంద్ర లకు మద్దతుగా అస్సాగో పరిశ్రమ వద్ద శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న వేలాది మంది అమాయక గ్రామీణ ప్రజలను పోలీస్ వారు అప్రజాస్వామికంగా,దౌర్జన్యంగా ఆడా,మగా తేడా లేకుండా విచక్షణా రహితంగా లాఠీ ఛార్జ్ చేసి బస్సులలో అర్ధరాత్రి సమయంలో వేరు వేరుప్రాంతాలకు,పోలీస్ స్టేషన్ లకు తరలించి పైశాచికత్వాన్ని ప్రదర్శించి అస్సాగో కాలుష్య బాధిత గ్రామీణ పౌరులను భయభ్రాంతులను చేశారు.అనంతరం అమాయక గ్రామీణ ప్రజలపై పోలీస్ కేసులుబనాయించారు అప్పటికి ఐదు రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మరోతి శివ గణేష్, పాఠంశెట్టి సూర్య చంద్ర లను అప్రజాస్వామికంగా దీక్ష స్థలం గుమ్మళ్ళ దొడ్డి



రామాలయం నుండి రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

అమాయక గ్రామీణ ప్రజలపై జరిగిన ఈ అత్యంత దారుణమైన దాడి,లాఠీ ఛార్జ్,క్రిమినల్ కేసుల బనాయింపు మొత్తం వ్యవహారం స్థానిక ఎమ్మెల్యే అండదండలతో మాత్రమే జరిగిందన్నారు.దానికి నిదర్శనం నేటికీ శాసనసభ్యులు బాధిత ప్రాంతంలో పర్యటించడం గాని,బాధితులను పరామర్శించడం గానీ చెయ్యలేదన్నారు.కనీసం ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలుకు సైతం పోయినపరిస్థిలేదన్నారు. మరోతి శివ గణేష్ ను ఆయా గ్రామాల లో పర్యటించకుండా పోలీస్ ఆంక్షలు నేటికీ నడుస్తున్నాయి అన్నారు.పోలీస్ వారు రాజ్యాంగ విరుద్ధంగా 144 విధిస్తున్నారు.నాటి జిల్లా కలెక్టర్ ఆయా గ్రామాల ప్రజలను నమ్మిస్తూ నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి పది రోజుల్లో తేలుస్తామని చెప్పి, ఇప్పటికీ ఆ నిజ నిర్ధారణ కమిటీ రిపోర్టు ప్రజలకు ఇచ్చింది గాని చెప్పింది గాని లేదన్నారు. నాటి కలెక్టర్ ట్రాన్సర్ మీద వెళ్లిపోవడం కూడా జరిగిందన్నారు. ఒక నెల రోజుల్లో కాలుష్యం నియంత్రణ చేస్తామని చెప్పిన పరిశ్రమ యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు ప్రజలకు కనిపించకుండా పోయారు అన్నారు. గోకవరం, కోరుకొండ మండలాల్లో సుమారు లక్షమంది ఆరోగ్యాలను ప్రభావితం చేసే " అస్సాగో ఇథైల్ ఆల్కహాల్ కాలుష్యకారక పరిశ్రమ" ను ప్రభుత్వం చొరవ తీసుకుని జనవరి 31 లోపు మూసి వేయుట (లేక)స్థాన చలనం చేయించక పోతే ఫిబ్రవరి 1 వ తేదీ నుండి ఆయా గ్రామాల యువకులతో కలసి మరో సారి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నానని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన ఐటిఐ కళాశాల పబ్లిక్ టాయిలెట్ మాతా శిశు కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

### మండల ఎంపీడీవో ఎస్.కె శీలార్ సాహెబ్ కు వినతి పత్రాన్ని అందించిన సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల సిపిఎం నాయకులు



తిరుమలాయపాలెం జనవరి 23 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత సంవత్సర కాలంగా మంజూరైన ఐటిఐ కళాశాల మాత శిశు కేంద్రం హాస్పిటల్ పబ్లిక్ టాయిలెట్ మంజూర అయ్యి సంవత్సరకాలం కావస్తున్న ఇంతవరకు ఈ యొక్క పనులను ప్రారంభించకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రద్దుఆ యొక్క పనులను ప్రారంభించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవోను మెమోరాండం సమర్పించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ నీకు పోరాటాల ఫలితంగా ఐటిఐ కళాశాల మాతా శిశు కేంద్రం హాస్పిటల్ పబ్లిక్ టాయిలెట్ మంజూరైన ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం దారుణమని తిరుమలాయపాలెం మండల కేంద్రం అభివృద్ధి విషయంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఎన్నోసార్లు అధికారులకు మంత్రులకి విజ్ఞప్తి చేసిన పనులు ప్రారంభం కావటం లేదని ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ యొక్క పనుల్లో ప్రారంభించి మండల అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు లేనియెడల ప్రజలందరిని సమీకరించి ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము నాగేశ్వరరావు వీరమనేష్, బుచ్చి రాములు దాసరి మహేందర్ దొండేటి నిర్మలరావు జాల ఉమేష్ లక్ష్మీనారాయణ రాయండ్ల సుందర్ మండల సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం జిల్లా,నగర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 23 నేటి శుభోదయ: మేరు సంఘం నిజామాబాద్ జిల్లా,నగర అనుబంధ సంస్థల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ నగరంలోని మేరు సంఘంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా,నగర అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేరు సంఘం సామాజిక సేవ,ఐక్యత,అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తోందని ప్రశంసించారు.సంఘాలు ప్రజల మధ్య సమన్వయం పెంచుతూ,యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సంఘాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు,నగర అధ్యక్షులు వెన్ను దేవానంద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా,నూతన కార్యవర్గ సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.సంఘం భవిష్యత్తులో మరింత బలోపేతమై,సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా,నగర అనుబంధ సంస్థల నాయకులు,ఆలయ కమిటీ,టైలర్ కమిటీ సభ్యులు,సీనియర్ సభ్యులు,యువజన విభాగ ప్రతినిధులు, నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడికి ఘన నివాళులు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల కేంద్రంలో ఈరోజు బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి యం. శివాజీ ముఖ్య అతిథిగా హాజరై, నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ.. "కణకణ మండే నిప్పు కణం, భారతజాతి వేకువ కిరణం, స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సూర్యుడు నేతాజీ. జయంతే కాని వర్ధంతి లేని అమరుడు ఆయన. అజాద్ హింద్ ఫౌజ్?ను స్థాపించి తెల్లవారి గుండెల్లో నిద్ర చెదరగొట్టిన వీరుడు. అణువణువునా దేశభక్తిని నింపుకున్న శూరుడు, 'జైహింద్' అంటూ నినదించిన ధీరుడు. స్వాతంత్ర్య సాధనే తన జీవిత ధ్యేయంగా తపించిన భరతమాత ముద్దు బిడ్డ నేతాజీ" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండు రంగారెడ్డి, యుగంధర్, జైపాల్ రెడ్డి, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు



### ప్రభుత్వ భవనంలో సేవలు ప్రారంభం

రాజేంద్రనగర్,జనవరి 23(నేటి శుభోదయ): తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుండి ప్రభుత్వ సొంత భవనాల్లోకి తరలించే ప్రక్రియలో భాగంగా, శంషాబాద్



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నూతన ప్రాంగణానికి మార్చడం జరిగింది.శంషాబాద్? లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్?లిలిలో ఏర్పాటు చేసిన ఈ నూతన కార్యాలయాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,జి హెచ?ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ తోకలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు,ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ మార్పును గమనించి,రిజిస్ట్రేషన్ సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు



తిరుమలయపాలెం జనవరి 23 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ జేఏసీ మండల నాయకుల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ నాయకులు ముందర ఇజ్రాయిల్ హాజరై నేతాజీ విగ్రహాన్ని కులమాల నివాళులర్పించిన. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో నేతాజీ పోషించిన పాత్రసాధారణ రాజకీయ పోరాటానికి మించిందని ఆయన అన్నారు. స్వతంత్రం భిక్ష కాదు పోరాటంతోనే సాధ్యమవుతుంది అనే నినాదాన్ని జీవితాంతం ఆచరించిన యోధుడు నేతాజీ అని గుర్తు చేశారు. భారత జాతీయ సైన్యాన్ని (ఆజాద్ హింద్ ఫో?జ్ ) బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వినిపించిన ధైర్యసహసాల నాయకుడు అయిన పేర్కొన్నారు. నేతాజీ జీవిత చరిత్రను పరిశీలిస్తే స్వతంత్రం సాధనలో భిన్నమైన మార్గాలు ఉన్నాయని తెలుస్తుంది.అహింసతో పాటు సాయిధ పోరాటం కూడా ఒక చరిత్రక సత్యమైన ఆయన వ్యాఖ్యానించారు. అయితే స్వతంత్రం అనంతరం నేతాజీ ఆలోచనలు ఎంతవరకు దేశ నిర్మాణంలో అమలైనది నేటికి ఓ క ప్రశ్నగ మిగిలిందన్నారు. నేటి తరం ముందు నిలిచిన అసలైన సందేహం ఇదే నేతాజీ కలలు కన్న స్వతంత్రం భారతదేశంలో నిర్మించగలమా. త్యాగం కమశిక్షణ దేశభక్తి విలువలు నేటి రాజకీయాలు ఎంతవరకు కనిపిస్తున్నాయి. నేతాజీ జయంతి వేడుకలు కేవలం పూలమాలలు కార్యక్రమం కాకుండా ఆయన ఆలోచనలపై ఆత్మ విమర్శ చేసుకున్న సందర్భాలు మారాలని భవిష్యత్ తరానికి దేశం పట్ల బాధ్యతను గుర్తుచేసే రోజులు నిలవాలని పలువురు వక్తలుఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ నాయకులు బి రంగా, గుగ్గిళ్ళ అశోక్, గుగ్గిల అంబేద్కర్, గంట కృష్ణ,టేకుముట్ల బాబు, కోంద్రు మహేష్,నేతగాని వీరస్వామి, కుర్ణ వెల్లి మోహన్ రావు, మందాడి శ్రీను, కోయిని అశోక్,తురక వెంకన్న, మందడి మధు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## కలియుగ దైవాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,జనవరి 23(నేటి శు భోదయ):తిరుమల తిరుపతి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కల్సి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..దర్శన అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యేను వేద ఆశీర్వచనాలు ఇచ్చారు.**

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 23 నేటి శుభోదయ: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావు అన్నారు.శుక్రవారం వినాయక్ నగర్ లోని ప్రధాన రోడ్డుపై రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థుల చేత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన చాలా ముఖ్యమన్నారు.చిన్నప్పటినుంచి రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రజల్లో విద్యార్థుల్లో ప్రమాదాలపై అవగాహన కలిగి ఉంటే ప్రాణా నష్టం నివారించవచ్చునన్నారు.వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.బైకు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు.ఆర్టిఏ సూచించిన నిబంధనలను తప్పక





పాటించాలన్నారు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.వివిధ పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐ కిరణ్ కుమార్,శృతి,ఆర్టిఏ మెంబర్ రాజా నరేందర్ గౌడ్,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సారథి నగర్ బిపిఎల్ టీం ఆధ్వర్యంలో జొన్నలగడ్డ హరీష్ మెమోరియల్ క్రికెట్ కప్ 2026

### టోర్నమెంట్ ప్రారంభించిన తోట



ఖమ్మం, నేటి శుభోదయ ::: సారథి నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడి ప్రక్కన బిపిఎల్ టీం ఆధ్వర్యంలో జొన్నలగడ్డ హరీష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు



పాల్గొని ఆటలో పాల్గొంటున్న వివిధ టీమ్లను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు చేతి కృష్ణ బౌలింగ్ చేయగా బిఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూ యువత అత్యంత ఉత్సాహంగా పాల్గొనే ఆట క్రికెట్ అని ఈ క్రికెట్ పోటీల్లో అనేకమంది దాతలు ముందుకొచ్చి ప్రోత్సహిస్తుంటారని. మన ప్రాంతంలో ప్రతి సంవత్సరం బిపిఎల్ టీం ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుంచి ఈ టోర్నమెంట్ క్రికెట్ నిర్వహించటం చాలా శుభ పరిణామం అని వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమంలో మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మధు, మహేష్ రవీందర్, వీరేందర్ ఆకుల సత్యం, నిమ్మల నవీన్, షమ్మీ, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## యంపి నిధులతో రూ.2.50 లక్షల విలువైన హైమస్ట్ లైట్లు ప్రారంభం



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల కేంద్రంలో గ్రామాభివృద్ధిలో భాగంగా హై మస్ట్ లైట్లను గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ ఎంపీ నిధుల ద్వారా రూ. 2.50 లక్షల వ్యయంతో మంజూరైన ఈ హై మస్ట్ లైట్లు మండల కేంద్రానికి కొత్త వెలుగులు తీసుకువచ్చాయి. రాత్రి వేళల్లో భద్రత, రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు ప్రజలకు మరింత సౌకర్యం కలుగనుంది. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ..నేడు గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయంటే అది కేవలం భారతీయ జనతా పార్టీ పాలనతోనే సాధ్యమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీ, ఎంపీ డికె అరుణమ్మ, దుష్యంత్?లకు గ్రామస్థులు తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటేశ్వర కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్న షేక్ గౌస్



నేటి శుభోదయ వికారాబాద్ 23 జనవరి : వికారాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సరఫరా సమస్యను గుర్తించిన షేక్ గౌస్ తన స్వయంకృషితో కరెంట్ పోల్ ఏర్పాటు చేయించి కాలనీ వాసులకు ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏ చిన్న సమస్య వచ్చినా తానే ముందుండి పరిష్కరిస్తానని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. విద్యుత్ సౌకర్యంతో పాటు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, శుద్ధి నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంకుల నిర్మాణానికి కృషి చేయడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చేపడుతున్నారు. ముఖ్యంగా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే స్పందించి పరిష్కరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. కాలనీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు చూపిస్తున్న షేక్ గౌస్ సేవాభావం ప్రశంసనీయం అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆయన చొరవతో వెంకటేశ్వర కాలనీలో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్న ఆశాభావాన్ని కాలనీ వాసులు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో షేక్ గౌస్ చేసిన సేవలను గుర్తించి వెంకటేశ్వర కాలనీ వాసులు ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో పలు కుటుంబాలు చేరిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనకు,ఖమ్మం నియోజకవర్గం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో క్యాంపు కార్యాలయంలో 33వ డివిజన్



కార్పొరేటర్ తోట వీరభద్రం ఆధ్వర్యంలో నుండి 60 కుటుంబాలు బి.ఆర్.యస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమన్వయం పనిచేయాలని కోరారు. రానున్న రోజుల్లో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతానని పిలుపునిచ్చారు. రాబోయే కార్పొరేషన్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్,దొంగరి చంద్రమౌళి,దాస్ మౌళి పులిపాటి సంపత్ కుమార్, నల్లబెల్లి గౌతం, అల్లం శ్రీను,శెట్టి రమేష్,వడ్డబోయిన కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఓం నమశ్శివాయ

### శివదీక్ష స్వాములకు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు



యాడికి జనవరి 23 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం ( పాత శివాలయంలో ) శుక్రవారం శివదీక్ష స్వాములకు కృష్ణకుమార్ నాయుడు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు.మాఘ మాసం సందర్భంగా శివాలయంలో ప్రతిరోజు శివునికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివదీక్ష స్వాములకు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు. ఈ బిక్ష కార్యక్రమంలో శివదీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# షాద్ నగర్ లో అభివృద్ధి జాతర

24 నెలలలో 1 350 కోట్లు

ప్రజా నాయకుడిగా ప్రగతి వెలుగులు పంచి నేటికి రెండేళ్లు..

రెండేళ్లలో ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు..

నిత్యం గ్రామాలలో సందడి.. అన్ని వర్గాలకు న్యాయం..

ఎమ్మెల్యే శంకర్ రెండేళ్ల పాలనలో ఎన్నెన్నో మలుపులు..

రేపు చౌడమ్మ గుట్ట వద్ద ఉదయం 8గంటలకు ప్రత్యేక పూజలు..

షాద్ నగర్ లో కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 23 : ప్రతినిత్యం పోరాటం చేసిన వాడే నాయకుడిగా నిలుస్తాడు.. ప్రజల హృదయాలను గెలుస్తాడు.. నిరుపేద కుటుంబంలో జన్మించి నాయకుడిగా పయనించి ఒక్కో అడుగు ముందుకు సాగుతూ తాను అనుకున్న లక్ష్యానికి చేరువ కావడానికి ఎన్నో పోరాటాలు చేశాడు.. ప్రస్తుతం పాలన ద్వారా సవాలుగా తీసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పోరాటం చేస్తున్నాడు.. రెండేళ్ల ఈ పోరాటంలో ఎన్నెన్నో మలుపులు.. ఎన్నెన్నో గెలుపులు.. ఆ పోరాట యోధుడు ఎవరో కాదు.. సాక్షాత్తు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఎమ్మెల్యేగా పాలనలో రేపటికి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో రేపు భారీ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు అభిమానులు ఏర్పాటు చేశారు. చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం భారీ ర్యాలీ కాన్వాయిలు పట్టణంలో సందడి చేయనున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీకి సంబంధించిన అన్ని వర్గాల శ్రేణులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిస్తుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెండేళ్ల ప్రగతి గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటే..

### కష్టాలను జయిస్తూ.. విజయాలను సాధిస్తూ..

పేదరికంకి మించిన శాపం ఉండదు.. అలాంటి పేదరికంలో పుట్టిన వాళ్లు ఆశపడడం కూడా తప్పే.. కానీ తాను ఆశపడ్డాడు.. కలలు కన్నాడు.. అబ్దుల్ కలాం మార్గంలో తన కలలను సాకారం చేసుకోవాలనుకున్నాడు.. అందుకే కళాశాల చదువులు పూర్తికాగానే రాజకీయాల వైపు అడుగులు వేశాడు. చిన్న కులం అని, పేదవాడని గ్రామంలో ఎన్నో అవమానాలు ఎదురైనా నిలదొక్కుకొని తొలి అడుగులోనే గ్రామ సర్పంచ్ గా విజయం సాధించి తానేమిటో నిరూపించాడు. అయితే అది తొలిమెట్టు మాత్రమే.. ఆయన ఆలోచనలు వేరు.. ఏనాటికైనా షాద్ నగర్ ఎమ్మెల్యేగా అధికారంలోకి రావాలనేది ఆయన కల. అందుకోసం గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి నాయకుడిగా ఎదిగి ఎన్నెన్నో ప్రయత్నాలు మొదలుపెట్టాడు. 2009లో కాంగ్రెస్ తరపున టికెట్ ఆశించి విఫలమయ్యాడు. 2014లోనూ ఇదే పరిస్థితి.. ఇక లాభం లేదని 2018లో బీఎస్పీ తరపున రంగంలోకి దిగాడు. కాంగ్రెస్, బీఆర?స్ లో హేమాహేమీలు ఉన్నప్పటికీ వాళ్ళందరినీ ఆశ్చర్యపరుస్తూ 27 వేల ఓట్లకు పైగా సాధించి ఒక్కసారిగా నియోజకవర్గంలో సంచలనంగా మారాడు. కట్ చేస్తే..

### ఎక్కడ పోగొట్టుకున్నాడో..

ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని పెద్దవాళ్లు చెప్తుంటారు. అలాగే బీఎస్పీ తరపున పోటీచేసిన ఆయన తన తప్పు తెలుసుకొని సొంతగూటికి చేరాలనుకున్నాడు. ఆయన సొంత గుడికి వచ్చే సమయానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్న అగ్ర నాయకులందరూ బీఆర?స్ వైపు వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ ఖాళీ.. పార్టీ మొత్తం నైరాశమే.. అయినా సరే తనకు పార్టీ, పార్టీకి తాను ఉపయోగపడాలనుకున్నాడు. ముందుగా నియోజకవర్గంలో పార్టీని ప్రతిష్టపరిచేందుకు ప్రయత్నించాడు. ఒక్కో ఇటుక జోడించి తిరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ కోటను నిలబెట్టాడు. ఫలితం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సాధించిన ఘనవిజయం. కొందరు నేతలు పార్టీ నుంచి వెళ్లిపోయిన, కొందరు అవాంతరాలు సృష్టించిన ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన తన సత్తా ఏమిటో తనని తక్కువ అంచనా వేసిన వారికి చూపించాడు.. ఇక పాలన విషయానికి వస్తే..

### ఎన్నో.. ఎన్నెన్నో..

గత రెండేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి చేసిన ప్రగతి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి.. ముఖ్యంగా ఎప్పటినుంచో అర్ధంతరంగా ఉండిపోయిన రైల్వే వంతెన కొన్ని నిధులు మంజూరు చేయించడం, అస్తవ్యస్తంగా ఉన్న పాత జాతీయ రహదారిని విస్తరించడం, తాజాగా పరిగి రోడ్డు విస్తరణ ఇలాంటి కార్యక్రమాలు జనాలను ఆకట్టుకోగా, గ్రామీణ ప్రాంతాలలో భవన సముదాయాల కల్పన, వంద పడకల ఆసుపత్రి కి అదనపు నిధులు తెచ్చి సకల సదుపాయాలతో ముందు ఉంచడం, యువత కోసం స్టేడియం బాగు చేయడం. అన్నింటికీ మించి తన సొంత నిధులకు దాతల విరాళాలను సమకూర్చి అత్యాధునికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించడం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనితీరును చాటుతాయి. పురపాలకలో భవన నిర్మాణాలు, సిసి రోడ్లు, అంతర్గత కాలువ పనులు, గ్రామీణ ప్రాంతాలకు రహదారులు, పంచాయతీలకు భవనాలు.. ఇలా పలు కార్యక్రమాలకు 1350 కోట్ల రూపాయలు ఆయన సమకూర్చారు. ప్రస్తుతం ఇప్పుడు 90 శాతం వరకు పనులు కొనసాగుతున్నాయి. పాలనలో నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు తెలుసుకోవడం, అవసరమైన వాటిని అందించడం ద్వారా గుర్తింపు తెచ్చుకున్నారు. అన్నింటికీ మించి నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి గతంలో ఏ ఎమ్మెల్యే ఇవ్వనంత పెద్ద ఎత్తున మంజూరు చేయించి ఘనతను చాటారు.

### సంబరాలే సంబరాలు..

ఎమ్మెల్యే రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా రేపు ఉదయం ఎనిమిది గంటలకు చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు నేతలు కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నేతలు కోరుతున్నారు..

## ఉపాధి పథకాన్ని శ్రామికులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



చిత్తూరు, జనవరి 23,(నేటి శుభోదయ) :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని శ్రామికులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా. పిడి రవికుమార్ అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్లలో శుక్రవారం ఉపాధ హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పులిచెర్ల మండలంలోని 25 గ్రామపంచాయతీలో 2024 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై గత 40 రోజులుగా ఎస్ ఆర్ పి కన్నారెడ్డి ఆధ్వర్యంలో డి ఆర్ పి లు రమణ, పవన్ కుమార్, శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో పనులు తనిఖీ చేపట్టి నివేదిక రూపొందించారు. ప్రజా వేదికలో డి ఆర్ పి లు రమణ, పవన్ కుమార్, శ్రీనివాసులు. తనిఖీ నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఉపాధి అంబుడ్స్ మెన్ వరదరాజులు, క్లస్టర్ ఏపీ డి శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు ధనుంజయ నాయుడు, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, బండ్ల రమేష్,మాజీ ఎంపీటీసీ లోకేష్, ప్రభాకర్, శంకర, ఆనంద రెడ్డి, ఇ నయతుల్లా, మహేష్, బండ్ల కిరణ్, అస్రూప్, రమేష్ నాయుడు, నూర్ భాషా, శంకర, దక్క హరినాథ్, రాధాకృష్ణ, మురళి. జనసేన హరి రాయల్, ఏపీవోలు సౌభాగ్యవతి, షౌకత్ అలీ టి ఏ లు జ్యోతి రెడ్డి, మహేంద్ర, మోహన్ బాబు, కీర్తి, సుభాషిణి, ఏ.ఈ.లు రామకృష్ణ నాయక్, మునిశేఖర్, భుజంగం, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పాలు గ్రామాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలం (నేటి శుభోదయ) జనవరి 23. :సిరికొండ మండలకేంద్రంతో పాటు పెద్దవాల్గోట్, న్యావనంది, గ్రామలలో స్వాతంత్ర సమర యోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి సుభాష్ యూత్ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ మహనీయుడు అడుగు జాడల్లో నడవలని సూచించి పోరాటాల యోదుడుగా కొనియాడరు. ఈ కార్యక్రమంలో వాల్గోట్ సర్పంచ్ పిట్ల వనితనర్సింగ్, సిరికొండ సర్పంచ్ మల్లెల చిన్న సాయిలు (సాయిచరణ్), న్యావనంది సర్పంచ్ దీపనరెందర్, ఉప సర్పంచ్ గ్యమశోభన్, ఆయా గ్రామల పంచాయతీ వార్డ్ సభ్యులు, సుభాష్ యూత్, సభ్యులు అవధూత గంగాధర్, సంతోష్, రాజు, నవీన్, మారుతి, ప్రశాంత్, నిఖిల్, సిసింద్రీ, వంశీ, ప్రశాంత్, గణేష్, నాగరాజు, ప్రవీణ్, అరవింద్, నితిన్, అనిల్, శ్రీనివాస్, సుమన్, ప్రజా ప్రతినిధులు నర్సరెడ్డి, రామిరెడ్డి, యువకులు శ్రీకాంత్ గౌడ్,జగదీష్ గౌడ్, కార్తీక్, ప్రసాద్ గౌడ్, గంగాధర్, అరుణ్, ఆయ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాకర్లపల్లి అంగన్వాడీ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



మంథని రూరల్, జనవరి-23, నేటిశుభోదయ: మంథని మండలశీలోని కాకర్లపల్లి అంగన్వాడీ పాఠశాలలో వసంత పంచమి సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జి. మల్లీశ్వరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కోట లక్ష్మణ్, తల్లిదండ్రులు పైడకుల కవిత,సురేష్ ల కుమారులు కవలపిల్లలు రామ్ లక్ష్మణ్ లకు అక్షరాభ్యాసం చేయించారు.

## మంత్రి వివేక్ కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ గంగాధర్



గజ్వేల్ నియోజకవర్గం 23 జనవరి 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : కొండపాక మండల పరిధిలోని మర్పడగా, దర్గా, అంకిరెడ్డిపల్లి, బందారం గ్రామాలలోని మల్లన్న సాగర్ నుండి రైట్ కెనాల్ కాల్వ నిర్మాణం 16 కిలోమీటర్లకు గాను 11 కిలోమీటర్ కాలువ పనులు పూర్తి చేసి మిగతా 5 కిలోమీటర్ల కాలువ నిర్మాణ పనులను పూర్తి చేయాలని పైన పేర్కొన్న నాలుగు గ్రామాల నుండి కాలువ నిర్మాణ పనులు ప్రారంభించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు మెదక్ జిల్లా ఇన్చార్జి గడ్డం వివేక్ వెంకట స్వామి గజ్వేల్ ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారం సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ ఇచ్చిన వినతి పత్రంకు వెంటనే స్పందించిన మంత్రి ఇట్టి విషయాన్ని గతంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే ఈ కాల్వ నిర్మాణ పనులను చేపడతామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ వైస్ చైర్మన్ బట్ట పరశురాం, బందారం సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దుర్గా రెడ్డి, గంగుల మల్లేశం, రాజు, దుద్దెడ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి బస్తీ పర్యటన



రాజేంద్రనగర్,జనవరి 23(నేటి శుభోదయ):స్థానిక ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే నేపథ్యంలో మణికొండ బిఆర?స్ పార్టీ నాయకులు మీ సమస్య మా బాధ్యత,ప్రజలతో ప్రజల కోసం అనే కార్యక్రమాన్ని చేపట్టారు.శుక్రవారం మణికొండలోని పైప్ లైన్ రోడ్డు బిఆర్సి నుండి సాయి గౌతమ్ కాలనీ వరకు, టిఆర్ఎస్, నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా బిఆర?స్ నాయకులు మాట్లాడుతూ..ఫీజుల భారంతో సామాన్య ప్రజల పిల్లలు చదువుకొనలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్కూల్ ఫీజులను కట్టడి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి మోసం చేసిందని అన్నారు.ఆటో డ్రైవర్ల జీవన పరిస్థితులు అగమ్య గోచరంగా మారాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి ఘోరంగా తయారైందని పేర్కొన్నారు.మా పర్యటనలలో భాగంగా గత రెండేళ్లుగా పడుతున్న యాతనను ప్రజలు వెల్లబోసుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కుంభగల ధనరాజ్,గుట్ట మీది నరేందర్,అందే లక్ష్మణరావు, సుమనలిని,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో అంగరంగ వైభవంగా పశు సంక్రాంతి సంబరాలు

### మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్.



రాజేంద్రనగర్,జనవరి 23 (నేటి శుభోదయ):'పశు సంక్రాంతికి' రైతులు తమ జీవనాధారమైన పశువులను (ఆవులు,ఎద్దులు) దైవంగా భావించి పూజించే పండుగ.పశువులకు స్నానాలు ఆచరించి,కొమ్ములకు రంగులు,మెడలో మువ్వల పట్టీలు,నుదుట పసుపు-



కుంకుమలతో అలంకరిస్తారు.ప్రత్యేకమైన నైవేద్యాలు పెట్టి,ఊరేగింపులు వంటి ఆటలతో పశువులపై తమ ప్రేమను చాటుకుంటారని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ తెలిపారు.శుక్రవారం నార్సింగ్?లో



పశు సంక్రాంతి వేడుకలు సంక్రాంతి పండగ అనంతరం వచ్చే శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా పశు సంక్రాంత్రి ఘనంగా నిర్వహించడం ఆనవైతిగా వస్తుందని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామీణ సంప్రదాయాలకు అద్దం పడేలా ఈ వేడుకలు సాగాయన్నారు.భారతదేశంలోని వివిధ జాతుల పశువులను నార్సింగి సంతకు తీసుకువచ్చి వాటిని అందంగా అలంకరించి ప్రదర్శించడం జరుపుతుందన్నారు. అంతేకాకుండా రంగురంగుల అలంకరణలతో,గంటలు కట్టి పశువులను తీసుకువచ్చిన పశువులను చూసిన జనాలు ఎంతో ఆకర్షితులయ్యారని కొనియాడారు.పశువులను దర్శించేందుకు స్థానికులతో పాటు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తారన్నారు.పశువుల సంక్రాంతి వేడుకలు గ్రామీణ సంస్కృతిని మరోసారి గుర్తు చేశాయని పాల్గొన్న ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,నార్సింగి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మాజీ వార్డ్ మెంబర్లు,ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పక్షాన బిజెపి ఉండి ప్రభుత్వంతో పోరాటం చేస్తుంది : ఎన్ రామచంద్రరావు



23 జనవరి 2026 : నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలపై బీజేపీ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు స్పష్టం చేశారు. తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు నేతృత్వంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును కలిసిన ప్రతినిధి బృందం, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఎలాంటి న్యాయం చేయకపోగా ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డు వంటి కీలక అంశాల్లో తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై స్పందించిన ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను బీజేపీ పూర్తిగా అర్థం చేసుకుంటోందని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పార్టీ తరఫున గట్టి పోరాటం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, కార్యదర్శులు బాబురావు, రాజేందర్ రావు తదితరులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక సంఘ పరిధిలో జూన్ 30, 2025 లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి దరఖాస్తులు



బాపట్ల పురపాలక సంఘం బాపట్ల నేటి శుభోదయ జనవరి 23: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో జూన్ 30, 2025 లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి దరఖాస్తులు అందించడానికి మరో 3 నెలలు కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్టీ నం.49 ద్వారా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, అర్హత కలిగిన ప్లాట్ల కొనుగోలుదారులు, లే అవుట్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాధ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని అనధికార లే అవుట్ లను ప్రణాళిక చట్రంలోకి తీసుకురావడం కోసం, ప్రణాళికాబద్ధమైన పట్టణ వృద్ధిని నిర్ధారించడమనే లక్ష్యాన్ని సాధించడానికి ఎల?ర?స్ పథకం అమలుకు దరఖాస్తులను అందించడానికి ఈ ఏడాది ఏప్రిల్ 23 వరకు గడువుని ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు.బాపట్ల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు అనంతరం అనధికార లే అవుట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## విద్యార్థులను అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దాలి

### -గుర్రం లక్ష్మణ్ కుమార్



విజయవాడ, జనవరి 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులను అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చి దిద్దాలని జే. ఎల్. కె. అండ్ కో మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం లక్ష్మణకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీదుర్గా మల్లేశ్వర సిద్ధార్ధ మహిళా కళాశాలలో లక్ష్య 2కె 26 రాష్ట్రస్థాయి ఫెస్ట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని



మాట్లాడారు.విద్యార్థులు తమ ధృక్పథాన్ని పంచుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఆర్థిక రంగంలో విజయానికి అవసరమైన నైపుణ్యాల గురించి సరైన అవగాహనను పెంపొందించుకోవడానికి ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్. ఎ. జి.టి. ఇ. కన్వీనర్ కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం నిర్దేశించుకోవాలని అన్నారు. ఇలాంటి ఫెస్ట్ లు విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించడంతో పాటు ఆటవిడుపు, ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాపార అవగాహన, ఆర్థిక నైపుణ్యం, వ్యవస్థాపకత సామర్థ్యాన్ని ప్రదర్శించే అద్భుతమైన వేదికన్నారు. కామర్స్ హెచ్. ఓ.డి. డాక్టర్ సంధ్యాలక్ష్మి మాట్లాడుతూ ఫెస్ట్ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితేసి వారిలో పోటీతత్వాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.లక్ష్య 2కె 26 ఫెస్ట్ లో ఫార్మల్, నాన్ ఫార్మల్ కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. అనంతరం పోటీలలోని విజేతలను బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 23 నేటి శుభోదయ: ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు,ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించగా,జిల్లా అధికారులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్,అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య సమన్వయ లోపం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఎన్నికలపై సీరియస్ ఫోకస్ పెట్టింది అధికార హస్తం పార్టీ. మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడమే టార్గెట్?గా పావులు కదుపుతోంది. పార్లమెంట్ నియోజకవ ర్గాల వారీగా ఎన్నికల బాధ్యులను ప్రకటించింది పార్టీ. మున్సిపల్ ఎన్నికలు జరగనున్న 15 పార్లమెంట్ నియోజకవర్గాలకు 15 మంది మంత్రులను ఇంచా ర్జ్?లను నియమించారు సీఎం రేవంత్ రెడ్డి. నియోజకవర్గాల వారీగా మంత్రులు సన్నాహక సమావేశాలు పెట్టాలని సూచించారు. అయితే ఇంచార్జ్ మంత్రుల కు అక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. అధికార పార్టీ తరఫున పోటీ కోసం తీవ్రస్థాయిలో పోటీ ఉందని మంత్రుల దృష్టికి వచ్చింది. కొత్త, పాత కాంగ్రెస్ నేతలు టిక్కెట్ల కోసం వర్గాలుగా విడిపోయి పోటీ పడుతు న్నారు. ఈ క్రమంలోనే గాంధీభవన్?లో జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం రసాభాసాగా మారింది. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వర్సెస్ మాజీ మంత్రి జీవన్?రెడ్డి,మధ్య ఇప్పటికే ఉప్పు-నిప్పులా ఉన్న వ్యవహారం కాస్త సన్నాహక సమావేశం సాక్షిగా మరోసారి దుమారం రేగింది.ఏకంగా సంజయ్ ఉన్న మీటింగ్?కు తాను హాజరుకాబోనని సమావే శం నుంచి బయటికి వచ్చి రచ్చ చేశారు. మాజీమంత్రి జీవన్?రెడ్డి. ఈ పరిస్థితుల్లో అభ్యర్థుల ఎంపిక మంత్రులకు పెద్ద సవాల్??గా మారింది. పోటీ చేయనున్న ప్రతి స్థానానికి ఆరుగురు పేర్లతో లిస్ట్ రెడీ చేయాలని మంత్రులను పీసీసీ చీఫ్, సీఎం ఆదేశించారు. అయితే ఒక్కో స్థానం నుంచి ఇరవై మందికిపైగా ఆశావహులు ఉండటంతో తలలు పట్టుకుంటున్నారు నే తలు.మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే వర్గం, ఎంపీ వర్గం, డీసీసీ అధ్యక్షుడి వర్గం, పీసీసీ వర్గం, ఇంచార్జ్ మంత్రి వర్గం, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి వర్గం అంటూ డజన్ల మంది ఆశావహులు టికెట్ రేసులో ఉన్నారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యే లు ఉన్న

# పురపోరు వేళ వర్గపోరు?



నియోజకవర్గాల్లో ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంది. జగిత్యాల, పటాన్ చెరు, గద్వాల్, బాన్సువాడ వంటి చోట్ల ఎవరికి టికెట్ రాకపో యినా మిగతా వర్గాల వాళ్లతో కలిసి?పార్టీ టికెట్ ఇచ్చిన వారికి వ్యతిరేకంగా పనిచేసేలా క్లాషెస్ ఉన్నా యట. దీంతో మంత్రులకు కొత్త భయం పట్టుకుందట.

**మంత్రులకు సవాల్ గా మారిన మున్సిపల్ ఎన్నికలు**

పంచాయతీ ఎన్నికల్లో తక్కువ స్థానాలు వచ్చిన చోట పార్టీ నేతల తప్పిదాలపై సీఎం రేవంత్ బాధ్యులపై సీరియస్ అయినట్లు సమాచారం. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి మిస్టేక్ జరిగినా తమపై ఎఫెక్ట్ పడుతుందని మంత్రులు ఆందోళన చెందుతున్నారట. గతంలో రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు. లోకల్ పోరులో పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఇద్దరు మంత్రులు మారెప్ప, మాగంటి బాబులు రాజీనామా చేశారు. దీంతో ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్న మంత్రులకు ఈ ఎన్నికలు డూ ఆర్ డై అన్నట్లుగా మారాయట. ఇది ఇలా ఉండగా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య సమన్వయ లోపం వల్ల అధికార పార్టీ కి తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. పుర పోరులో ముగ్గురు మంత్రులు ప్రచారం చేస్తే తప్ప ఆ పార్టీ కి లాభం జరగదు అనే అనుమానం కలగమానదు. ఇప్పటికైనా ముగ్గురు మంత్రుల మధ్య సమన్వయ ఉంటే తప్ప అధికార పార్టీ లాభ పడుతోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు మరి. మంత్రి పొంగులేటి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో ఏదులాపురంలో సిపిఐ తో పొత్తు కూడా బెడిసి కొట్టే ప్రమాదం లేకపోలేదు. అక్కడ చైర్మన్ కోసం ఇరు పార్టీలు తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేది పరిశీలిస్తే ఎన్నెన్నో కొత్త అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మంత్రి పొంగులేటి మార్క్ పనిచేస్తుందా అనేది పరిశీలిస్తే పలు అనుమానాలకు తావు ఇస్తోంది.

## అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేసిన గబ్రు చౌహాన్

### చాకలి దానిగుట్ట సర్పంచ్ గబ్రు చౌహాన్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 23: షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలోని చాకలిదాన్ గుట్ట గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రాలను బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ అన్నారు.శుక్రవారం నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తాండ గ్రామపంచాయతీ పరిధిలోని డూప్స్ గార్డెన్ లోని జిపి స్థలంలో



ఎన్ఆర్ఈజీఎస్ రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి లాంచనంగా భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన విద్య, సమతుల్య పౌష్టికాహారం తో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించాలని ఆకాంక్షిస్తూ వసంత పంచమి రోజున అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ పూజలో ఉప సర్పంచ్ మెగావత్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్,పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్,వార్డు సభ్యులు జటావత్ రాజేష్ నాయక్, జెటావత్ మాధవి,బుజ్జి శంకర్ నాయక్,మూడవత్ శాంతి శ్రీనివాస్,మెగావత్ నాగేష్, రంగాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్,రవీందర్ ఎం రవీందర్,నాగేష్,మెగావత్ నరేష్, మూడవత్ రమేష్,కారోబార్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి పువ్వాడ



వైరా, నేటి శుభోదయ :: వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వైరా



చేరుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తొలుత వైరా లో గల అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకున్నారు. దేవాలయ కమిటీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి, బిఆర్ ఎస్ నాయకులు బానోత్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన తెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

### ఫ్యూచర్ సిటీ షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష,ఏసిపిలక్ష్మీనారాయణ,



షాద్?నగర్, నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 23: తెలంగాణ రాష్ట్ర చరిత్ర,సంస్కృతి, భాషా వైభవాన్ని ప్రతిబింబించే జ్ఞాన తెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్?ను ఫ్యూచర్ సిటీ షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి అవసరమైన సమాచారం, విలువలను ప్రజలకు చేరవేయడంలో జ్ఞాన తెలంగాణ దినపత్రిక బాధ్యతాయుత పాత్ర పోషిస్తోందని అన్నారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ముఖ్యమైన దినాలను ప్రజలకు గుర్తు చేసే విధంగా ఈ క్యాలెండర్?ను రూపొందించారని పేర్కొన్నారు ప్రతి ఇంటికి ఉపయోగకరంగా ఉండటంతో పాటు సానుకూల ఆలోచనలకు ప్రేరణనిచ్చేలా ఈ క్యాలెండర్? నిలవాలని ఆకాంక్షించారుఇలాంటి అర్థవంతమైన క్యాలెండర్?ను విడుదల చేయడం అభినందనీయమని పేర్కొంటూ జ్ఞాన తెలంగాణ దినపత్రిక మరింతగా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ ,జ్ఞాన తెలంగాణ దినపత్రిక జర్నలిస్ట్ మైలారం సుబ్రహ్మణ్యం,మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్, సిఐటియు నాయకులు రాజు, జర్నలిస్ట్ జగన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ఏన్కూర్, నేటి శుభోదయ::: ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్, కమ్మ సంఘం మాజీ మండల అధ్యక్షుడు తోట రాధాకృష్ణ, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎల్లంపల్లి వేణు, నాయకులు గాదే శేషయ్య, ఏరువ నవీన్, గారపాటి అశోక్, లగడపాటి నరసింహారావు, రావెళ్ల వీరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు తప్పులు దాటితే లైసెన్స్ రద్దే

### సిగ్నల్ దాటినా, హెల్మెట్? లేకపోయినా శిక్ష తప్పదు

### జనవరి 1 నుంచే అమల్లోకి కొత్త నిబంధన



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మోటారు వాహనాల చట్టంలో సరికొత్త మార్పులను తీసుకొచ్చింది. తరచూ ట్రాఫిక్? నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లు ఇక ఎంతమాత్రం శిక్ష నుంచి తప్పించుకోలేరు. చిన్న తప్పయినా ఏడాదిలో ఐదుసార్లు జరిగితే మూడు నెలలపాటు డ్రైవింగ్? లైసెన్స్? నిలిపివేస్తారు. ప్రాంతీయ రవాణా లేదా జిల్లా రవాణా అధికారికి సదరు డ్రైవర్? లైసెన్స్? రద్దు చేయడానికి లేదా నిలిపివేయడానికి కొత్తచట్టం ప్రకారం అధికారం ఉంటుంది. జనవరి 1 నుంచి నిశ్శబ్దంగా ఈ నిబంధన అమల్లోకి వచ్చేసింది. గతంలో శిక్షార్హమైన పెద్ద నేరాలకు మాత్రమే వాహన దొంగతనం, ప్రయాణికులపై దాడి, కిడ్నాప్?, అధిక వేగం, ఓవర్? లోడ్?, బహిరంగ ప్రదేశాల్లో వాహనాన్ని వదిలేయడం వంటి వాటికి మాత్రమే డ్రైవింగ్? లైసెన్స్? రద్దు వంటి శిక్ష ఉండేది. తాజా చట్ట సవరణతో హెల్మెట్? లేకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, రెడ్? లైట్?ను పట్టించుకోకుండా కదలడం వంటి తప్పులకు కూడా లైసెన్స్? రద్దు చేయవచ్చు. కేంద్ర మోటారు వాహన నిబంధనలు రెండవ సవరణ, 2026 ప్రకారం టోల్? ఫీజు బకాయి ఉంటే ఆ వాహనం అమ్మకానికి, అంతర్రాష్ట్ర బదిలీకి ఎన్?వోసీ జారీ చేయరు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిపై సమీక్ష

### వెంకటాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని వార్డు సభ్యులకు సూచన

### ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

### సర్పంచ్ బుజ్జూరు పుష్పమ్మ, ఆంజన్ రెడ్డి



నేటిశుభోదయ :తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ బుజ్జూరు పుష్పమ్మ,ఆంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పై సమీక్ష,నిర్వహించడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అన్ని వార్డు లలో మౌలిక సదుపాయాల కల్పన (నీరు, పారిశుధ్యం)



మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై దృష్టి పెట్టి,ప్రత్యేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను, పారదర్శకతను పెంచడం దీని ముఖ్య ఉద్దేశం.సమీక్షాంశాలు:గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల నిర్వహణ,మరియు తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల పనుల పురోగతిని పరిశీలించాలని,నిధుల వినియోగం పై ప్రత్యేక డెవలప్?మెంట్ ఫండ్ వంటి నిధులను ఉపయోగించి అభివృద్ధి పనులు,ముఖ్యంగా హరితహారం,పారిశుధ్యం,మరియు గ్రామంలో నూతన భవనాల నిర్మాణం చేపట్టడం.ప్రజల భాగస్వామ్యం: గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను తెలుసుకోవడం, అభివృద్ధి పనులపై అవగాహన కల్పించడం, మరియు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు (పింఛన్లు, రేషన్ కార్డ్) అందేలా చూడటం.చెయ్యాలని,గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చడం, ప్రజల ఆరోగ్యం మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరచడం సర్పంచ్, వార్డు సభ్యులు ప్రధాన బాధ్యత.గా సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, సకాలంలో పూర్తి చేయడం ఈ సమీక్ష యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాజీద్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు గొర్రె మల్లేష్, మస్క శేఖర్, బైరపాక ఇందిరమ్మ, మొగిలి శెట్టి మహేష్, అయిల్ పావని,జర్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభ్యాసానికి తొలి మెట్టు వేసిన కాకునూరు పిల్లలు

### తల్లిదండ్రుల్లో ఆనందం, పిల్లల్లో ఉత్సాహం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం కాకునూరు గ్రామంలోని మొదటి మరియు రెండో అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా సాగింది. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు అక్షరాల ప్రాముఖ్యత, విద్యాభ్యాసం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి సులభమైన పదాలతో వివరించారు. పాటలు, ఆటల రూపంలో అక్షరాలు నేర్పుతూ పిల్లలను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బి. రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. చిన్నతనంలోనే అక్షరాభ్యాసం ప్రారంభించడం వల్ల పిల్లల్లో మేధస్సు వికాసం జరుగుతుందని తెలిపారు. ఉపసర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ ..అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భవిష్యత్తుకు పునాదులని పేర్కొన్నారు. వార్డు సభ్యులు సీమల శ్రీనివాస్, వలికె శ్రీనివాస్,ఎదిరె అరుణ, బాలమణి, యాదమ్మ, రామకృష్ణ, నరసింహ, మాజీ ఎంపీటీసీ రమాదేవి, ఏడబ్ల్యూటీఎస్ మాధవి, మంజుల తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు.కార్యక్రమం సందర్భంగా పిల్లలకు స్వీట్లు, పుస్తకాలు అందజేశారు. తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

